సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

బుధవారం 3-1-2018

మంచి ర్యాంక్ కోసం ప్రయత్నం

మన నగర పంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షన్-2018లో మంచి ర్యాంక్ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. నగర పంచాయతీ అభివృద్ధి చెందేందుకు ఇదొక గొప్ప అవకాశం. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నాం. నగర పంచాయతీని స్వచ్ఛత వైపు తీసుకెళ్లేందుకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. ఇందుకు ప్రజలు సహకరించాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రజలపై ఉంది. కేంద్ర బృందం పర్యటించినప్పుడు వారికి అన్ని విధాలా సహకరించి నగర పంచాయతీకి మంచి ర్యాంకు తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నా.

– జయంత్‌కుమార్‌రెడ్డి, నగరపంచాయతీ కమిషనర్

నాగర్‌కర్నూల్ పట్టణ వ్యూ



స్వచ్ఛ కందనూలు

స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్న జిల్లాకేంద్రం



నగర పంచాయతీ సిబ్బందితో ముగ్గులు వేయిస్తున్న కమిషనర్ జయంత్‌కుమార్

- స్వచ్ఛ సర్వేక్షన్-2018కు నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ పోటీ
- ఈనెల 4 తర్వాత పట్టణంలో పర్యటించనున్న కేంద్ర బృందం
- ర్యాంకుల ఆధారంగానే కేంద్రం నుంచి నిధులు విడుదల
- స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చెత్తపై సమరాన్ని ప్రకటించిన అధికారులు
- ఫిర్యాదులు స్వీకరించేందుకు 'నాగర్‌కర్నూల్ సిటిజన్ బడ్డీ' యాప్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్ టౌన్: జిల్లాకేంద్రం స్వచ్ఛతవైపు అడుగులు వేస్తోంది. స్వచ్ఛ సర్వేక్షన్-2018లో అత్యుత్తమ ర్యాంక్‌ను సాధించేందుకు నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ అధికారులు పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఐదేళ్లక్రితం నాగర్‌కర్నూల్ పట్టణం నగరపంచాయతీగా ఏర్పనప్పటికీ పారిశుద్ధ్య

మిగతా 2వ పేజీలో ▶

ప్రతి శనివారం

వాటరింగ్ డే

- హరితహారం మొక్కలను సంరక్షించాలి
- నర్సరీల్లో 1.46కోట్ల మొక్కలు పెంచేలా చర్యలు
- కలెక్టర్ ఈ.శ్రీధర్



జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీధర్

నాగర్‌కర్నూల్: హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించే కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం మొక్కలకు నీరందించే వాటరింగ్ డే నిర్వహించాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధికారులతో తెలంగాణకు హరితహారం, గణతంత్ర దినోత్సవ నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను బతికించేందుకు ప్రతి శనివారం విధిగా నీరు పోసే మాస్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాల స్థాయి విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో నాటిన మొక్కలకు నీరందించాలన్నారు. ప్రతి అధికారి, ఉద్యోగి, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

మిగతా 2వ పేజీలో ▶

❖ పోలీస్ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలి



బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

- ★ గ్రామీణ పోలీస్‌లతోనే నేర నియంత్రణ
- ★ రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన కల్పించాలి
- ★ బిజినేపల్లి, తిమ్మాజిపేట స్టేషన్లను పరిశీలించిన ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

బిజినేపల్లి రూరల్/ తిమ్మాజిపేట

వివరాలు 16లో ▶

❖ టూరిజం పనులు పూర్తి చేయండి



సింగోటం రిజర్వాయర్ కట్టపై పనుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి జూపల్లి

- ✤ 15నుంచి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు
- ✤ అంతలోగా పనులన్నీ పూర్తి చేసి సిద్ధంగా ఉండాలి
- ✤ రిజర్వాయర్ కట్టపై మహనీయుల విగ్రహాలు
- ✤ మంత్రి జూపల్లి కృష్ణారావు

- కొల్లాపూర్ రూరల్

2లో

సీపీఎస్ రద్దుపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలి


మాట్లాడుతున్న మల్లికార్జున్

ఉప్పునుంతల: రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దుపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం మల్లికార్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉప్పునుంతలలో నిర్వహించిన పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడారు. పండితులు, పీఈటీల అప్‌గ్రేడేషన్ వెంటనే పూర్తి చేయాలన్నారు. డిప్యూటీ ఈఓ పోస్టులను పునరుద్ధరించడంతో పాటు సర్వీస్‌రూల్స్‌ను రూపొందించి రెగ్యులర్ ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పదోన్నతులు కల్పించి విద్యావ్యవస్థపై పర్యవేక్షణను పెంచి పటిష్టం చేయాలన్నారు. పీఆర్‌సీ కమీషన్‌ను 2018 జనవరిలో ఏర్పాటు చేసి ఐఆర్‌ను ప్రకటిస్తూ జూలై నెల వరకు పీఆర్‌సీ అమలు జరిగే విధంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శులు పురుషోత్తం, వెంకటేశ్వర్‌రావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, సుమిత్రాబాయి, నాయకులు విజయకుమార్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శనివారం వాటరింగ్ డే

▶ మొదటి పేజీ తరువాయి

ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. వచ్చే వర్షాకాలంలో హరితహారంలో 1.35కోట్ల మొక్కలను నాటనున్నందున అందుకు అనుగుణంగా నర్సరీల్లో 1.46కోట్ల మొక్కలను విత్తడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే వారం నిర్వహించే సమావేశంలో గ్రామం వారీగా, రోజువారీగా ఎన్ని మొక్కలు నాటుతారో ప్రణాళికలు అందజేయాలని ఆదేశించారు. గొర్రెలకు ఆహారంగా ఉపయోగపడే తుమ్మ మొక్కలను 2.5లక్షలు చెరువు గట్ల వెంట నాటడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

గణతంత్ర దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి సంబంధిత శాఖలు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాల విషయంలో కచ్చితంగా ప్రశంసా పూర్వకంగా విధులు నిర్వర్తించిన వారికే సిఫార్సులు చేయాలని, సిఫార్సు లేఖలు ఈ నెల 15తేదీ లోగా అందించాలని, ఆ తర్వాత పంపే లేఖలకు అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే ప్రసంగానికి సంబంధించిన నివేదికలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఒక పేజీకి మించకుండా ముఖ్య ప్రణాళిక అధికారికి 7వ తేదీలోగా అందించాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ సురేందర్‌కరణ్, డీఆర్‌డీఓ సుధాకర్, డీఎఫ్‌ఓ జోజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కందనూలు




పందుల పెంపకందారులతో స్వచ్ఛతపై సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్, స్వచ్ఛ సర్వేక్షన్ వాల్‌పోస్టర్

▶ మొదటి పేజీ తరువాయి

పరిస్థితి పెద్దగా మెరుగుపడలేదు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించిన దాఖలాలు తక్కువే. కానీ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టేందుకు నగర పంచాయతీలు, మున్సిపాలిటీల్లో 'స్వచ్ఛ సర్వేక్షన్' అనే కార్యక్రమాన్ని రూపొందించింది. కేంద్రం నిర్ణయించిన ఓ బృందం జనవరి 4 తర్వాత పట్టణాల్లో పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితిపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. వీటితో పాటు నగర పంచాయతీని ఆ బృందం స్వయంగా పర్యవేక్షిస్తోంది. దీని ఆధారంగా వివిధ కేటగిరీల వారీగా మార్కులు కేటాయిస్తుంది. వాటి ప్రకారం ర్యాంక్‌లిచ్చి, కేంద్రప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. దీని కోసం జిల్లా నుంచి నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ పోటీ పడుతోంది. ఇందుకు సంబంధించి నగర పంచాయతీ అధికారులు పట్టణ పరిధిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు వివిధ రకాల చర్యలు చేపడుతున్నారు.

అధిక చెత్త ఉండే ప్రాంతాలపై దృష్టి

నగర పంచాయతీ పరిధిలో అధికంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త ఉండే ప్రాంతాలపైనే నగర పంచాయతీ కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలో 40ప్రాంతాలను ఎంపిక చేసి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా గోడలపై ఇక్కడ చెత్త గానీ, మల, మూత్ర విసర్జన చేయవద్దంటూ, చేసిన వారికి రూ.500 జరిమానా విధిస్తామని రాయిస్తున్నారు. ఇటీవల ఈ నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరికి జరిమానాలు సైతం విధించారు. అలాగే అధిక చెత్త ఉండే పది ప్రాంతాల్లో నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయించి అక్కడ రంగవల్లులు వేయిస్తున్నారు. వీటినైనా చూసి ప్రజలు చెత్త వేయరని ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇలా నగర పంచాయతీ అధికారులు చెత్తపై సమరాన్ని ప్రకటించారు.

ఇంటింటికీ చెత్తబుట్టలు పంపిణీ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తరహాలో నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ పరిధిలోని ఇళ్లకు కూడా నగర పంచాయతీ అధికారులు తడి, పొడి చెత్త వేర్వేరుగా వేసేందుకు రెండు రంగుల (గ్రీన్, బ్లూ) ప్లాస్టిక్ బుట్టలను అందించనున్నారు. ఈ చెత్తను ప్రతి రోజూ ఇళ్ల నుంచి సేకరించేందుకు ప్రస్తుతం నగర పంచాయతీ పరిధిలో చెత్త బండ్లు తక్కువగా ఉన్నందున మూడు ఆటోలను కొనుగోలు చేస్తున్నారు. వీటితో పాటు నగర పంచాయతీలోని ప్రతి ఇంటికి అధికారులు వెళ్లి స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్నారు. నగర పంచాయతీ కమిషనర్ జయంత్ కుమార్‌రెడ్డి పట్టణంలోని వివిధ వర్గాలతో ప్రతిరోజూ సమావేశమై స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందులోభాగంగా ఇప్పటికే డాక్టర్లు, మీడియా ప్రతినిధులు, పందుల పెంపకం చేపట్టేవారు, దుకాణాల యజమానులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో సమావేశమయ్యారు.

ఫిర్యాదుల కోసం ప్రత్యేక యాప్

నగర పంచాయతీలో ఏదేని వార్డులో ప్రజలకు సమస్య వచ్చినప్పుడు అధికారులకు తెలియజేసేందుకు 'నాగర్‌కర్నూల్ సిటిజన్ బడ్డీ' అనే పేరుతో కొత్త యాప్‌ను ఆవిష్కరించారు. ఇందులో ఫిర్యాదుదారుడు తమ సమస్యను ఫొటో తీసి అప్‌లోడ్ చేయగానే అందుకు సంబంధించిన మెసేజ్ నగర కమిషనర్‌కు, వార్డు కౌన్సిలర్‌కు వెళ్తుంది. దీంతో సమస్య వెనువెంటనే పరిష్కరించే అవకాశం కలుగుతుంది. ఫిర్యాదుదారుడు ఫిర్యాదు ఇచ్చినట్లుగా ఓ నంబర్‌ను కూడా కేటాయిస్తారు. దీంతో ఈ నంబర్ ద్వారా ఫిర్యాదుదారుడు తన సమస్య ఎంత వరకు పరిష్కరించారనే విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

ఇంటింటికీ ప్రచారం


నగర పంచాయతీ గోడలపై రాయించిన నీతి వాక్యాలు

నగర పంచాయతీ అధికారులు ప్రత్యేకంగా కొన్ని కరపత్రాలను ముద్రించి ఇంటింటికీ పంచుతున్నారు. ఇందులో ముఖ్యంగా ఇంటికో మరుగుదొడ్డి, ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే మార్కెట్‌కు వెళ్లేటప్పుడు ఇంటి నుంచే ప్లాస్టికేతర సంచులను తీసుకెళ్లాలని, ప్రతి ఇంట్లో 12మొక్కలు నాటుకోవాలని, ఇంటి పరిసరాల్లో, కాలువల్లో గానీ చెత్త వేయరాదని సూచిస్తున్నారు. నగర పంచాయతీలో అభివృద్ధి జరగాలంటే సకాలంలో ఇంటి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

టూరిజం పనులు పూర్తి చేయండి


విద్యాశాఖ సదస్సుపై ఉపాధ్యాయులతో సమీక్షిస్తున్న మంత్రి

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని సింగోటం గ్రామశివారులో రిజర్వాయర్ కట్టపై జరుగుతున్న టూరిజం పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈసందర్భంగా డబుల్ సీసీ రోడ్డు, హోటల్ పనులు, క్యాటేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ నెల 15నుంచి లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్స వాలు ఉన్నందున అంతలోగా పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రిజర్వాయర్ కట్టపై మహాత్మాగాంధీ, తెలుగు తల్లి, అమరవీరుల స్థూపం, జ్యోతిరావు పూలే విగ్రహాలతో పాటు మరికొందరు మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని అక్కడే అధికారులతో సమాలోచన జరిపారు. బ్రహ్మోత్సవాలకు అన్ని పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హన్మంతునాయక్, సింగిల్‌విండో చైర్మన్ రఘుపతిరావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, రాజగోపాల్, బోరెల్లి మహేష్, తదితర నాయకులు ఉన్నారు.

విద్యాశాఖ సదస్సుపై సమీక్ష

కొల్లాపూర్‌రూరల్: ఈనెల 5న కొల్లాపూర్‌లో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి విద్యా శాఖ సదస్సుపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం జిల్లా కోశాధికారి మానవపాడు నర్సింహాతో సమీక్ష జరిపారు. ఈసందర్భంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యా అభివృద్ధికి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. తెలంగాణప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగానే నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన విద్యావ్యాప్తి, మౌలిక సమస్యలపై సదస్సులో చర్చించడం జరుగుతుందని అన్నారు. మ్యాథమెటిక్స్ ఫోరం జిల్లా కోశాధికారి నర్సింహ్మాతో సదస్సుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హన్మంతునాయక్, సింగిల్‌విండో చైర్మన్ రఘుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్బాల్, తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పటిష్టతకు ప్రత్యేక కృషి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

ఉప్పునుంతల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింతగా పటిష్టం చేసే దిశగా ప్రత్యేక కృషి జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని మర్రిపల్లిలో జరిగిన అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి 'మేరా లీడర్' పేరిట శక్తి యాప్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ఈ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలను అప్రమత్తం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈ నెల 4న ఉదయం 9గంటలకు చారగొండలో, 11గంటలకు వంగూరు, మధ్యాహ్నం 2గంటలకు ఉప్పునుంతలలో శక్తి యాప్ రిజిస్ట్రేషన్, అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులు, యువజన కమిటీ సభ్యులు, బూత్ కమిటీ అధ్యక్షుడు, ఏరియా బూత్ కో-ఆర్డినేటర్లు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు విధిగా ఆయా మండలకేంద్రాల్లో జరిగే యాప్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, యాప్ టెక్నికల్ ప్రతినిధిగా అమన్ పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు కట్టా అనంతరెడ్డి, మనోహర్, ప్రతాప్‌రెడ్డి, రమేష్ యాదవ్, రతన్ సింగ్, నర్సింహారావు, తదితరులు ఉన్నారు.

దొంగల హల్‌చల్

కొత్తకోటలో ఒకేరోజు 7 ఇళ్లలో చోరీ



చిందర వందరగా వస్తువులు

- తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్
- బంగారం.. నగదు స్వాహా
- క్లూస్‌టీంతో తనిఖీలు.. కేసు నమోదు



వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్ టీం సభ్యుడు



బాధితులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

కొత్తకోట: పట్టణంలో దొంగలు హల్‌చల్ సృష్టించారు. రాఘవేంద్ర కాలనీలో మంగళవారం తెల్లవారుజామున ఒకేరోజు ఏడు ఇళ్లల్లో చోరీచేసి పోలీసులకు సవాల్ విసిరారు. కాస్త ఆర్థికంగా ఉన్నవారు పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో నివాసముంటున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన దొంగల ముఠా ఏకకాలంలో విరుచుకుపడింది. వారంకిందట పెబ్బేర్‌లో ఒకేరోజు 8 ఇళ్లలో దొంగలు చొరబడిన విషయం మరువకముందే కొత్తకోటలో మళ్లీ చోరీ జరగడం స్థానికుల్లో భయం పట్టుకుంది.

పగలు రెక్కి.. రాత్రి దోపిడీ...

వరుసగా సెలవులు రావడం, ఇళ్లకు తాళాలు వేసే ఇళ్లను టార్గెట్ చేయడానికి దొంగలు మారువేశంలో పగలు రెక్కి నిర్వహించి రాత్రి చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. నాగరాజు ఇంట్లో 2 తులాల పుస్తెలతాడు, 2 జతల బంగారు కమ్మలు, 2 బంగారు రింగులు, రూ. 15 వేల నగదు, ఎక్సైజ్ కానిస్టేబుల్ రాములు ఇంట్లో రూ.4 వేల నగదు, పాష ఇంట్లో 5 గ్రాముల బంగారం, రూ. 4 వేల నగదును దొంగిలించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్షరర్‌గా విధుల నిర్వర్తించే సునిల్ కుమార్ బ్యాచ్‌లర్‌గా ఓ రూం తీసుకొని ఉంటున్నాడు. అతని ఇంటి తాళం విరగ్గొట్టి ఇంటినంతా చిందర వందర చేశారు. ఎలాంటి నగదు, విలువైన వస్తువులు దొరకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. అదేవిధంగా అమరేందర్‌రెడ్డి, మన్నెంకొండ సాగర్, గొల్ల వెంకటేష్ ఇళ్లలోనూ చోరీకి యత్నించినా అక్కడ విలువైన వస్తువులు లభించలేదు.

రంగంలో దిగిన క్లూస్‌టీం

రాఘవేంద్ర కాలనీలో ఒకే రోజు 7 ఇళ్లలో చోరీ జరగడంతో కొత్తకోట సీఐ సోం నారాయణసింగ్, ఎస్ఐ రవికాంత్‌రావు క్లూస్ టీంను రప్పించారు. దొంగలు వాడిన వస్తువులను, వేలిముద్రలను సేకరించారు. ఇటీవల పెబ్బేర్‌లో జరిగిన మాదిరిగానే కొత్తకోటలో చోరీ జరిగిందని, దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ రవికాంత్‌రావు తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి



కాలనీలో అందరు కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. కాలనీలో సుమారు 200 ఇళ్లు ఉన్నాయి. ఇంటికి రూ. 500 చొప్పున జమచేస్తే సుమారు 30 కెమెరాల దాకా అమర్చవచ్చు. దీని వల్ల భవిషత్తులో కాలనీలో ఎలాంటి దొంగతనాలు జరగవు. ఒకవేళ జరిగినా దొంగలు ఇట్టే బట్టుబడతారు. ఈ విషయాన్ని గుర్తించి సీసీ కెమెరాలు బిగించుకుని సహకరించాలి. – రవికాంత్‌రావు, ఎస్ఐ, కొత్తకోట

రోడ్డుప్రమాదంలో యువకుడికి గాయాలు



గాయపడిన శ్రీనివాసులు

పెబ్బేరు(కొత్తకోట): స్థానిక బైపాస్‌లోని రైస్‌మిల్ సమీపంలో మంగళవారం ట్రాక్టర్, బైకు ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గద్వాల జిల్లా పుటాన్‌పల్లికి చెందిన శ్రీనివాసులు బైకుపై కొత్తకోట వైపు వెళ్లుతుండగా రాంపూర్ గ్రామం నుంచి జంక్షన్ దాటడానికి రాంగ్‌రూట్‌లో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టాడు. కాలు, చేయి విరిగి బలమైన గాయాలు తగిలాయి. స్థానికులు 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై వివరాలు సేకరించామని ఎస్ఐ ఓడీ రమేష్ తెలిపారు.

కారు బోల్తా.. నలుగురికి గాయాలు

గోపాల్‌పేట(వనపర్తి): మండలంలోని బుద్దారం ప్రధాన రహదారిపై మంగళవారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఎస్ఐ జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తికి చెందిన యలిశెట్టి శ్రీనువాసులు కుటుంబంతో కలిసి కారులో వట్టెంకు బయల్దేరాడు. బుద్దారం సమీపంలోకి రాగానే వాహనం రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. బాటసారులు చూసి కారును సరి చేసి గాయపడిన వారిని బయటకు తీశారు. శ్రీనువాసులుతోపాటు భార్య లక్ష్మీ, ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి. అదే సమయంలో అటువైపు వెల్తున్న శ్రీనువాసులు స్నేహితుడు సురేష్ గమనించి చికిత్స నిమిత్తం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు.

వివాహిత మృతి



అంజలి (ఫైల్)

లింగాల(అచ్చంపేట): కుటుంబ కలహాలను భరించలేక ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన అవుసలికుంటకు చెందిన వివాహిత మద్దెల అంజలి(34) సోమవారం రాత్రి మృతిచెందింది. గతనెల 27న భర్తతో గొడవపడిన అంజలి మనస్తాపానికి గురై అదేరోజు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. తీవ్ర గాయాలు కావడంతో కుటుంబసభ్యులు ఆమెను 108 అంబులెన్స్‌లో అచ్చంపేటకు తరలించారు. అక్కడినుంచి వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ ఉస్మానియాకు తరలించారు. వారం రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి చనిపోయింది. మృతురాలికి భర్త మద్దెల కృష్ణ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ సంఘటపై కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ విష్ణు తెలిపారు.

డెంగీతో బాలుడు..



ముస్తఫా మృతదేహం

నవాబుపేట(జడ్చర్ల): మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం కాకర్లపహడ్‌కు చెందిన ఓ విద్యార్థి డెంగీతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన ఇబ్రహీం కుమారుడు ముస్తఫా(7) కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతుండగా మూడు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్పించారు. అయితే, డెంగీ సోకిందని చెప్పిన వైద్యులు.. రెండు రోజులకు తగ్గిపోయిందని డిశ్చార్జ్ చేయడంతో ఇంటికి తీసుకొచ్చారు. మళ్లీ జ్వరం తీవ్రమై అపస్మారక స్థితిలోకి వెళ్లిన ముస్తఫా మంగళవారం మృతి చెందినట్లు ఆయన తండ్రి ఇబ్రహీం తెలిపారు. కాగా, మృతుడి కుటుంబాన్ని ఎంపీపీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డితో పాటు నర్సింహులు, సంతోష్‌రెడ్డి, కృష్ణయ్య, సంజీవరెడ్డి, నరేందర్, శంకర్, గోపాల్ పరామర్శించారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

- హైదరాబాద్‌లో ఘటన..
- ఆలస్యంగా వెలుగులోకి..



నాగరాజు(ఫైల్)

అడ్డాకుల(దేవరకద్ర): రాచాల గ్రామానికి చెందిన కమ్మరి నాగరాజు(33) హైదరాబాద్‌లో అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాలిలా.. నాగరాజు తన భార్య జ్యోతి, కుమారుడు, కుమార్తెతో కలిసి హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో ఉంటూ కార్పెంటర్‌గా పని చేస్తున్నాడు. డిసెంబర్ 31న ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన నాగరాజు మాయమైపోయాడు. ఫోన్ కూడా స్విచ్‌ఆఫ్ అయింది. అదేరోజు సాయంత్రం చౌటుప్పల్ పోలీసులకు నాగరాజు మృతదేహం లభ్యమైంది. అతని జేబులో ఉన్న ఓ షాపు బిల్లు ఆధారంగా అక్కడి పోలీసులు జనవరి 1న సాయంత్రం నాగరాజు ఆచూకీ తెలుసుకుని బంధువులకు సమాచారం చేరవేశారు. మంగళవారం తెల్లవారుజామున నాగరాజు మృతదేహాన్ని రాచాలకు తీసుకువచ్చి సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ సత్యమ్మ, టీడీపీ నాయకుడు రవీందర్‌రెడ్డిలు పరామర్శించారు.

ఆల్ఫాజోలం పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

జడ్చర్ల: జాతీయరహదారిపై మంగళవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా జరిపిన తనిఖీల్లో ఆల్ఫాజోలం పట్టుబడింది. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ గణపతిరెడ్డి మంగళవారం స్థానిక విలేకరులతో సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు కుచ్చర్‌కల్ గ్రామానికి చెందిన రాజేశ్‌గౌడ్ రాజాపూర్ మండల కేంద్రం సమీపంలో బైక్‌పై ఆల్ఫాజోలం తరలిస్తుండగా పట్టుకున్నారు. బాదేపల్లికి చెందిన పెద్ద వెంకటేశ్‌గౌడ్ తనకు ఈ సరుకు సరఫరా చేసినట్లు చెప్పడంతో బాదేపల్లిలోని పెద్ద వెంకటేశ్‌గౌడ్ ఇంటిని తనిఖీ చేశారు. అయితే అక్కడ ఎలాంటి ఆల్ఫాజోలం లభించలేదు. పట్టుబడిన ఆల్ఫాజోలం విలువ రూ.10వేలు ఉంటుందని, ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అదేవిధంగా బోడజానంపేట, మాచారం గ్రామాల్లో అనుమతులు లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న కల్లు దుకాణాలపై దాడులు చేసి 140 లీటర్ల కల్లును పారబోసి వారిపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. సమావేశంలో స్థానిక సీఐ ఖాలిద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ మైబూబ్‌అలీ, సిబ్బంది నర్సింహులుగౌడ్, తదితరులు ఉన్నారు.

రాజకీయ ఒత్తిళ్లు : ఆల్ఫాజోలం పట్టివేతకు సంబంధించి స్థానిక నాయకులు సంబంధిత ఎక్సైజ్ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తీసుకువచ్చినట్లు సమాచారం. నిందితుడి పేరును తొలగించాలని పైరవీలు చేసినట్లు తెలిసింది. అయితే ఎక్సైజ్ అధికారులు మాత్రం ససేమిరా అంటూ కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



చనిపోయిన వ్యక్తి మృతదేహం

ధరూరు(గద్వాల): అల్వాలపాడు గ్రామ శివారులో 40 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ మురళీగౌడ్ తెలిపారు. వారం కిందట మతిస్థిమితం లేకుండా గ్రామంలో భిక్షాటన చేసిన ఓ వ్యక్తి మంగళవారం ఉదయం గ్రామ శివారులో రోడ్డు పక్కన కల్వర్టు వద్ద చనిపోయి కనిపించాడు. రైతులు గమనించి సర్పంచ్ ప్రతాప్‌కు, పోలీసులకు సమాచారం అందించారు. వరొచ్చి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. చలితోపాటు ఆకలితో చనిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. వివరాలు తెలిస్తే 9440795750 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

జాతీయస్థాయి పర్వతారోహణకు కాంతు

నారాయణపేట రూరల్: జాతీయ స్థాయి పర్వతారోహణ శిబిరానికి స్థానిక సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ కాంతు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యభాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 2 నుంచి 13 వరకు అస్సాం రాష్ట్రం దీప్‌ఘడ్ అటవీ ప్రాంతంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి ఒకే విద్యార్థి ఎంపికకాగా అది తమ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదివే విద్యార్థి కావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే, కళాశాల కరస్పాండెంట్ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి జైపాల్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



రాష్ట్రస్థాయి పోటీల్లో పాలమూరు జట్టు



ఖమ్మంలో మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న జట్టు సభ్యులు

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్రస్థాయి సీనియర్ బాలురు, బాలికల బాస్కెట్ బాల్ పోటీలు మంగళవారం ఖమ్మంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో మహబూబ్‌నగర్ జిల్లా జట్టు పాలుపంచుకుంది.

పీవైకే ఆధ్వర్యంలో యోగా కోర్సు

రాష్ట్ర అధ్యక్షుడు వస్పరి శివుడు

స్టేషన్ మహబూబ్‌నగర్: పతంజలి యోగా సమితి, భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు అసిస్టెంట్ యోగా టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సు శిక్షణ ఇవ్వనున్నట్లు పీవైకే రాష్ట్ర అధ్యక్షుడు వస్పరి శివుడు వెల్లడించారు. మంగళవారం స్థానిక క్రిస్టియన్‌కాలనీలోగల పీవైకే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7 నుంచి 11 వరకు హైదరాబాద్‌లోని దుం డిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమి ఎదురుగా గల 'విశాల్ ప్రకృతి నివాస్'లో ఈ శిక్షణ శిబిరం ఉంటుందని తెలిపారు.సర్టిఫికెట్ కోర్సు అనంతరం ప్రతి జిల్లాకు ముగ్గురు చొప్పున యోగా ప్రచారక్ ఉద్యోగాన్ని కల్పించి, నెలకు రూ.12వేల రూ.20వేల వరకు సంపాదించే అవకాశం కల్పిస్తామన్నారు. శిక్షణ కోసం ఆసక్తిగల యువత 9100029950, 9000009060, 8897647190 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగాధర్, యోగ శిక్షక్ తూం సుభాష్‌రెడ్డి, సభ్యులు మహ్మద్ ఖదీర్, కార్యాలయ ఇన్‌చార్జీ ఎండి.నజీర్, దత్తురావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వస్పరి శివుడు

గణతంత్ర పురస్కారాలకు లైజన్

ఉప్పునుంతల(అచ్చంపేట): స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా, ఎస్‌బీ కంట్రోల్, నాగర్‌కర్నూల్‌లో కోర్టు లైజన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణయ్య పోలీస్ విభాగంలో జిల్లా నుంచి గణతంత్ర పురస్కారాలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నుంచి ఉత్తర్వులు అందాయి. హెడ్‌కానిస్టేబుల్ నుంచి ఇటీవలే కృష్ణయ్య ఏఎస్ఐగా పదోన్నతి పొందాడు. గతంలో మహబూబ్‌నగర్, జడ్చర్ల, కల్వకుర్తితోపాటు ప్రస్తుతం నాగర్‌కర్నూల్‌లో కోర్టు లైజన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అంకితభావంతో పనిచేయడంతో ఈ అవకాశం దక్కినట్లు ఎస్ఐ మోహన్‌బాబు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే జనవరి 26న గణతంత్ర వేడుకల్లో ఉన్నతాధికారుల చేతులమీదుగా సేవా పతకాన్ని అందుకోనున్నారు.



కృష్ణయ్య

జాతీయ అథ్లెటిక్స్‌కు ఎంపిక

కోస్గి(మక్తల్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో గతనెల 29, 30వ తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో గుండుమాల్ జెడ్పీహెచ్ఎస్ పీఈటీ అనంతసేన ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పరుగుపందెం, ట్రిపుల్ జంప్‌లో ప్రతిభ చూపి ఈ పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బెంగళూర్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వెంకట్రాముడు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



అనంతసేన

కృష్ణయ్యకు బంగారు పతకాలు

నవాబుపేట(జడ్చర్ల): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఇటీవల జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్‌లో నవాబుపేట గీతాంజలి జూనియర్ కళాశాల అధ్యాపకుడు కృష్ణయ్య పరుగు పందెంలో బంగారు పతకాలు సాధించాడు. 10 కేఎం, 5 కేఎంలో 1500, 400 వందల పరుగుపందెంలో 3 బంగారు పతకాలు, 1 సిల్వర్ పతకం సాధించాడు. ఈ మేరకు మంగళవారం కళాశాల కరస్పాండెంట్ జహీర్, భానుప్రకాష్, విజయ్, రోషన్, జ్యోతి తదితరులు అభినందించారు.



యువత క్రీడల్లోనూ రాణించాలి

గండీడ్(మహబూబ్‌నగర్): యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌నాయక్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గాధిర్యాల్ అనుబంధ గ్రామమైన చీకర్లబండ తండాలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. మారుమూల ప్రాంతాల్లోని గిరిజన యువతను క్రీడలవైపు ప్రోత్సహించడానికి ఇలాంటి పోటీలు అవసరమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని అన్నిరంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో గిరిజన యువకులు రేఖ్యానాయక్, సోమ్లా, సంతోష్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రవీందర్

నేటి నుంచి అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ప్రొఫెసర్ జయశంకర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు నిర్వాహక అధ్యక్షుడు ఎడ్ల నర్సింహగౌడ్, ఉపాధ్యక్షుడు మంజూర్ ప్రకటనలో తెలిపారు. విన్నర్ జట్టుకు రూ. లక్ష, ట్రోఫీ, రన్నర్ జట్టుకు రూ. 50వేలు ట్రోఫీని అందించనున్నట్లు పేర్కొన్నారు.

కల్వర్టు ఏర్పాటు చేయాలి



తెలకపల్లి: మండల పరిధిలోని కారువంగ – నందిపేట గ్రామాల మధ్యలో ఉన్న మట్టి రోడ్డులో చెరువు నీళ్లు పారుతూ రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. కల్వర్టును ఏర్పాటు చేసి ఇబ్బందులు తీర్చాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

రబీకి రైతన్న సన్నద్ధం!

- పొలం పనుల్లో బిజీబిజీ
- కేఎల్ఐ నీటి రాకతో యాసంగిపై ఆశలు

తెలకపల్లి: రైతులు రబీ పంటను సాగు చేసేందుకు పొలం పనుల్లో నిమగ్నమ య్యారు. గత కొన్ని సంవత్సరాలుగా సరైన వర్షాలు లేక రైతులు చెరువుల కింద, మెట్ట పంటలు పండించలేక తీవ్రంగా నష్టపోయారు. సరైన వర్షాలు లేక కొద్దిపాటిగా వరి, వేరుశనగ సాగు చేస్తున్నారు. గత రెండేళ్లుగా మండ లంలో రబీలో వరి, వేరుశనగ, మొక్క జొన్న ఇతర పంటలను సాగు చేస్తు న్నారు. కేఎల్ఐ కాల్వల ద్వారా వచ్చిన కృష్ణానీటితో రైతులు సమృద్ధిగా పంటలు పండించుకునేందుకు సిద్ధమవు తున్నారు. గతేడాది రబీలో మండ లంలోని పలు గ్రామాల్లో రైతులు పెద్ద ఎత్తున వరి పంటలతోపాటు వేరుశనగ సాగు చేసి అధిక దిగుబడులు సాధిం చారు. మూడు నెలలుగా కేఎల్ఐ కాల్వల ద్వారా పెద్ద ఎత్తున నీళ్లు రావడంతో అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతుండ టంతో రైతులు రబీ సాగు వైపు మొగ్గుచూపుతున్నారు.



తెలకపల్లి పెద్ద చెరువు కింద గొర్రుతో పొలం చదును చేస్తున్న రైతు

300 ఎకరాల ఆయకట్టు సాగునీరు

మండల కేంద్రంలోని పెద్ద చెరువు కింద 300 ఎకరాల ఆయకట్టు రైతులకు సాగునీరు అందుతోంది. దాసుపల్లి చెరువు కింద 200 ఎకరాలు, అనంతసా గర్ చెరువు కింద 150, పెద్దపల్లి చెరువు కింద 300 ఎకరాలు, పర్వతాపూర్ ఊర చెరువు కింద 250 ఎకరాలతోపాటు లక్నారం చెరువు కింద 200పైచిలుకు ఎకరాల్లో రైతులు వరి పంటలు సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. దాంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కేఎల్ఐ నీటి ద్వారా వేరుశనగను వందల ఎకరాలలో సాగు చేస్తున్నారు. మండలంలోని ఊర చెరువుకు తూము సక్రమంగా లేకపోవడంతో సాగునీరు అందే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పైపుల ద్వారానైనా నీటినందించాలని పర్వతాపూర్, గౌరా రం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సమస్య తీరుతుంది..



పశువులకు గ్రాసం లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి లారీలతో గడ్డిని కొని తెచ్చాం. ప్రస్తుతం కేఎల్ఐ కాలు వల ద్వారా చెరువు నిండింది. నాకున్న భూమితోపాటు మరికొందరి వద్ద కౌలుకు తీసుకుని వరి పంటను సాగు చేస్తున్నా. పశు వులకు మేతతోపాటు తిండిగింజలు వస్తాయనే ఆశతో పనులు చేస్తు న్నాం. దీంతో కొంత ఇబ్బంది తీరింది.

రెడ్డెపాకుల చిన్న లక్ష్మయ్య, రైతు, తెలకపల్లి

వరి సాగు చేస్తున్నా..



గత సంవత్సరం కేఎల్ఐ కాల్వల ద్వారా చెరువుల్లోకి నీరు రావడంతో వరి పంటలతోపాటు మెట్ట పంటలైన వేరుశనగ, ఇతర పంటలు సాగు చేయడంతో మంచి దిగుబడి వచ్చింది. ఈసారి కూడా కేఎల్ఐ నీటితో చెరువు నిండింది. నాకున్న నాలుగె కరాల పొలంలో వరి సాగు చేస్తున్నాం.

ప్రభాకర్, రైతు, లక్నారం

న్యూస్ బాక్స్

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ బండి శాంతమ్మ

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర శిశుసేవా పథకాన్ని తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బండి శాంతమ్మ సూచిం చారు. మంగళ వారం మండలంలోని తూడుకుర్తిలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పిల్లలకు సరైన సమయంలో సమృద్ధి కలిగిన ఆహారాన్ని అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్‌వాడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికా హారాన్ని తీసుకోవాలని సూచించారు. బాలింతలు, గర్భిణులు ఆకుకూ రలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివే లమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వార్డు సభ్యులు, బాలింతలు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

తాడూరు: మండలంలోని మేడిపూర్‌లో నిర్మాణ పనులు జరుగుతున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ పనులను పూర్తి చేయాలని టీఆర్ఎస్ నాయకులు జక్కా రఘునందన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మేడిపూర్ గ్రామాన్ని సందర్శించి సబ్‌స్టేషన్, సీసీ రోడ్ల నిర్మాణం, ఆర్వీ ఏర్పాటు వంటి పనులను పరిశీలించారు. సర్పంచ్ లక్ష్మమ్మతో కలిసి గ్రామంలోని వార్డులను పరిశీలించారు. టీఆర్ఎస్ అధ్యక్షుడు యార రమేష్, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యార కృష్ణయ్య, జైపాల్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలి

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయాగ్రా మాల్లో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని వైద్యాధికారి డాక్టర్ జంప్లా ఆశావర్కర్లను కోరారు. మంగళవారం పీహెచ్‌సీ ఆవరణలో ఆశా వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు ప్రభు త్వ ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకునేలా కేసీఆర్ కిట్లపై అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వైద్యులు ఇచ్చే సలహాలు పాటించి, మందులు వాడేలా అవ గాహన కల్పించాలన్నారు. వారం వారం చిన్నారు లకు ఇచ్చే ఇంజక్షన్లు తీసుకునేందుకు పూర్తి వివరా లను అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. సమావే శంలో ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ జంప్లా

విద్యార్థులకు అభినందన

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయి భౌతికశాస్త్రం, వరిత్ర విభాగంలో నిర్వహించిన విజ్ఞాన పోటీలలో ప్రథమస్థా నంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ మధుసూ దన్ శర్మ, అధ్యాపక బృందం వారిని అభినందించారు. ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబర్చి కళాశాలకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

సావిత్రీబాయి జయంతిని జయప్రదం చేయండి

నాగర్‌కర్నూల్‌రూరల్: అభ్యుదయ మహాత్మా సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం బస్టాండ్ కూడలిలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడికిళ్ల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ కాళ్ల నిరంజన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

లోకల్ వాయిస్

సీసీ రోడ్డు నిర్మించాలి



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: మండల పరిధిలోని ఎండబెట్ల గ్రామం ఏడో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం చేయ కపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నాం. పాలకులు ఎన్నికల సమయంలో రోడ్డు వేస్తామని హామీ ఇచ్చినా నేటి వరకు ఇటువైపు చూడటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

శేఖర్, ఎండబెట్ల

డ్రెయినేజీలు శుభ్రం చేయాలి



మండల పరిధిలోని పెద్దాపూ ర్‌లోని మురుగ కాల్వలు పేరుకు పోయి ఉన్నాయి. ఆయా ఇళ్లలో నుంచి వచ్చే వ్యర్థపు నీరు పూర్తిగా మురుగుమయం కావడంతో దోమలు విజృంభించి ప్రజలపై ప్రభావం చూపుతు న్నాయి. దీంతో చిన్నారులు త్వరగా రోగాల బారిన పడుతున్నారు.

సుధాకర్, పెద్దాపూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
32.3°/18.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద అర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర



ఆశాజనకంగా మామిడి పూత

- ఈ దశలో కాపాడుకుంటే అధిక దిగుబడి
- సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన అవసరం
- అలంపూర్ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ సలహాలు, సూచనలు



పూత దశలో ఉన్న మామిడి చెట్టు

అలంపూర్: వర్షాభావ పరిస్థితుల్లోనూ ఈ ఏడాది మామిడి పంటలో పూత ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది మామిడి విదేశాలకు ఎగుమతి చేసుకునే అనుమతి ఇవ్వడంతో రైతులకు మెరుగైన దక్కుతుందని భావించొచ్చు. మామిడిలో పూత, పిందె ఎక్కువగా వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈ మేరకు రైతులు పూత, పిందెను కాపాడుకుంటేనే అధిక దిగుబడి సాధించొచ్చు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అలంపూర్ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ ఇచ్చిన సలహాలు, సూచనలు ఇలా ఉన్నాయి.

పూల రకాలు

మామిడిలో ఉండే పూల గుత్తుల్లో రెండు రకాలు పుష్పాలు ఉంటాయి. ఒకటి ద్విలింగ పుష్పాలు, రెండోది మగ పుష్పాలు. ప్రతీ పూల గుత్తిలో రకాన్ని బట్టి 200 నుంచి 4వేల వరకు పుష్పాలు ఉంటాయి. ద్విలింగ పుష్పాలు రకాన్ని బట్టి మారతాయి. ఉదాహరణకు రుమాని రకంలో 0.74 శాతం, నీలం రకంలో 55 శాతం, లాంగ్రా రకంలో 69 శాతం, బంగనపల్లిలో 22 శాతం ద్విలింగ పుష్పాలు ఉంటాయి. ద్విలింగ పుష్పాలు మాత్రమే ఫలదీకరణం చెంది పిందెలుగా ఏర్పడతా యి. మగ పూలు ఫలదీకరణలో తోడ్పడి తర్వాత రాలిపోతాయి. ద్విలింగ పుష్పాల్లో కూడా ఫలదీకరణకు ముందే పలు కారణాల వల్ల రాలిపోతాయి. కొంత వరకు పూత, పిందె రాలడం సహజమే. అయినా వాటి తీవ్రతను బట్టి తగిన జాగ్రత్తలు పాటించాలి.

అధికారి సలహా



మహ్మద్ ఖాద్రీ, ఏడీఏ

పోషకాల యాజమాన్యం

మామిడి కాయలు అంగుళం పరిమాణం నుంచి భుజాలు ఏర్పడే వరకు చాలా త్వరగా పెరుగుతాయి. ఈ సమయంలో పోషకాలైన నత్రజని, పొటాష్ తప్పక అందించాలి. నీటి వసతి ఉన్న పొలాల్లో చెట్టు వయస్సును బట్టి పిందెలు బాదం కాయ పరిమాణం ఉన్నప్పుడు తగిన మోతాదులో పొటాష్ వేసి నీరు పెట్టాలి. ఇక నీటి వసతి లేని తోటల్లోనైతే నీటిలో కరిగే ఎరువులైన పాలీఫీడ్, మల్టీ–కే ఎరువులు లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

హార్మోన్ల యాజమాన్యం

హార్మోన్ల లోపం, సమతుల్యత దెబ్బతింటే పూత, పిందె బాగా రాలుతుంది. దీని నివారణకు ప్లానోఫిక్స్ మందును 5 లీటర్ల నీటిలో/మి.లీ కలుపుకుని పిచికారీ చేయాలి. అయితే, ఈ మందును మోతాదుకు మించి పిచికారీ చేస్తే పిందె రాలిపోయే ప్రమాదం ఉందున జాగ్రత్త పాటించాలి.

తేమ, నీటి యాజమాన్యం

ఎండాకాలం కారణంగా భూమిలోని తేమ ఆవిరి అయి నీటి ఎద్దడికి గురై పూత, పిందె రాలిపోతుంది. ఇక నీరు ఎక్కువగా పెట్టినా, వర్షం ఎక్కువగా పడినా పూత, పిందె ఎక్కువగా రాలుతుంది. గోలి కాయ సైజు పిందె దశలో తేలికపాటి నీటి తడి ఇవ్వాలి. నిమ్మకాయ సైజు ఉన్నప్పుడు, ఆ తర్వాత నెలకోసారి రెండు తడులు ఇవ్వాలి. తద్వారా కాయ రాలడం తగ్గడంతో పాటు నాణ్యత పెరిగి కాయ పరిమాణం కూడా పెరుగుతుంది.

చీడపీడలు

మామిడి చెట్లకు చీడ పీడలు పూత, పిందె దశలో ఆశిస్తే బాగా రాలిపోతాయి. ఈ మేరకు రైతులు ఎప్పటికప్పుడు పురుగులు, తెగుళ్లను జాగ్రత్తగా గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలి. లేకుంటే తీరని నష్టం వాటిల్లుతుంది.

తేనె మంచు పురుగు

పూత, పిందె దశలో ఈ పురుగు ఎక్కువగా ఆశిస్తుంది. పిల్ల పురుగులు గుంపులు గుంపులుగా చేరి రసాన్ని పీల్చి వేస్తే పూత మాడిపోతుంది. దీని నివారణకు ఇమిడాక్లోప్రిడ్ మందును తగిన మోతాదులో వాడుకోవాలి.

తామర పురుగులు

తామర పురుగులు రసాన్ని పీల్చడం వల్ల పూత రాలిపోతుంది. పిందె దశలో కాయపై గోకి రసాన్ని పీల్చడం వల్ల మచ్చలు ఏర్పడతాయి. ఇవి ఆశించిన కాయలపై మంగు ఏర్పడుతుంది. వీటి నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ.ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.



తేనె మంచు పురుగు ఆశించిన పూత

బూడిద తెగులు

ఆకులు, పూత, పిందెలపై తెల్లని బూడిద వంటి పొడి ఏర్పడుతుంది. తెగులు సోకిన పూత, పిందెలు రాలిపోతాయి. దీని నివారణకు పూత మొగ్గ దశలో హెక్సాకొనజోల్ 1 మి.లీ.ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:


ఉచిత గదులు	–ఖాళీగా లేవు
రూ.50 గదులు	–05 ఖాళీగా ఉన్నాయి
రూ.100 గదులు	–20 ఖాళీగా ఉన్నాయి
రూ.500 గదులు	–ఖాళీగా లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–ఖాళీగా లేవు
వసంతోత్సవం	–ఖాళీగా లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీగా లేవు
బుధవారం ప్రత్యేక సేవ	: సహస్రకలశాభిషేకం



భవిష్యం



మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	167	196




బాదేపల్లి యార్డులో గత ఏడాది కందుల కొనుగోళ్లు (ఫైల్)

మరిచితిరా?

ముక్కిపోతున్న కందులు

* ఏడాదిగా గోదాముల్లోనే నిల్వలు
* విలువైన సరుకు పురుగుల పాలు
* ఉమ్మడి జిల్లాలో 3.34లక్షల క్వింటాళ్ల కొనుగోళ్లు
* రూ.152 కోట్లు అంచనా
* మళ్లీ కొత్త సరుకుల కొనుగోలు ప్రారంభం

జడ్చర్ల: రైతులకు ప్రభుత్వ మద్దతు ధర దక్కించడంతో పాటుగా బహిరంగ మార్కెట్‌లో పప్పు ధాన్యాల కొరత ఏర్ప డిన సందర్భంలో ధరల నియంత్రికరణ ఉద్దేశ్యంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన కందులు గోదాముల్లో పుచ్చిపోతు న్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2016–17లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో రైతుల నుంచి నేరుగా ప్రభుత్వ మద్దతు ధరలకు కందులను కొనుగోలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని గోదాముల్లో వాటిని నిల్వ చేశారు. అయితే కొనుగోళ్లు చేపట్టి ఏడాది పూర్త యినా తిరిగి వాటిదిక్కు మళ్లీ చూడకపో వడంతో కందులు గోదాముల్లోనే మక్కి పోవడమే గాక పురుగుపట్టి పుచ్చి పోతు న్నాయి. అంతేగాక ఎలుకలు,పందికొ క్కులకు సైతం ఆహారంగా మారాయి.

మద్దతు ధర కోసం..

మార్కెట్‌లో కందులకు గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో 2016 డిసెంబర్ మాసంలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లాలోని ఆయా మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాలుకు రూ.5050 చొప్పున కందులను కొనుగోలు చేసింది. ఇందుకు సంబం ధించి ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ రైతులకు డబ్బును కూడా చెల్లించింది. 3.34 లక్షల క్వింటాళ్లకు దాదాపుగా రూ.152 కోట్లను వెచ్చించారు. అనంతరం కొనుగోలు చేసిన కందులను

మళ్లీ ఈ ఏడాది..

గోదాములకు తరలించి నిల్వ చేశారు. గత ఏడాది కొనుగోలు చేసిన కందులు గోదా ముల్లోనే ఉండగా తిరిగి ఈ సంవత్సరం ప్రభుత్వం మళ్లీ కందులను కొనుగోలు చేస్తోంది. పాత నిల్వలకు కొత్త నిల్వలు తోడయితే ప్రభుత్వం మరింతగా నష్ట పోయే ప్రమాదముంది. కొనుగోలు చేసిన కందులను బహిరంగ మార్కెట్‌లోకి గాని డిమాండ్ ఉన్న ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల్లోకి గాని తర లిస్తే నిల్వలు వినియోగంలోకి వచ్చే అవ కాశం ఉంది. అంతేగాక మార్కెట్‌లో కంది పప్పు ధరలు కూడా దిగివచ్చే పరిస్థితి ఉంది.

జిల్లాల వారీగా కొనుగోళ్లు ఇలా

జిల్లా	కొనుగోలు చేసిన కందులుక్వింటాళ్లలో..
మహబూబ్‌నగర్	1.94 లక్షలు
నాగర్‌కర్నూల్	70వేలు
వనపర్తి	35వేలు
జోగుళాంబ గద్వాల	35వేలు

నాఫెడ్‌కు అప్పగించాం

గత ఏడాది రైతులకు మద్దతు ధరలు దక్కాలన్న ప్రభుత్వ ఆదేశంతో మార్కెట్ యార్డుల్లో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నాఫెడ్ సహకారంతో కొనుగోలు చేశాం. వాటి వినియోగం, నిర్వహణ చూసుకో వాల్సి బాధ్యత నాఫెడ్‌పై ఉంది.

– సుధాకర్, డీఎం, మార్క్‌ఫెడ్, మహబూబ్‌నగర్

ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

మార్క్‌ఫెడ్ ద్వారా కందులను కొనుగోలు చేశాం. అనం తరం వాటిని గోదాముల్లో నిల్వ చేశాం. బహిరంగ మార్కెట్‌లో కందులకు డిమాండ్ అంతగా లేకపోవడంతో చర్యలు తీసుకోలేక పోయాం. ప్రభుత్వం ఈ విషయంపై తీసుకునే నిర్ణయంపై చర్యలు తీసుకుంటాం.

– గురుస్వామి, మేనేజర్, నాఫెడ్

శ్రీశైలంలో నీటిమట్టం 869.8 అడుగులు

దోమలపెంట(అచ్చంపేట): శ్రీశైలం జలాశయంలో సోమవారం నీటి మట్టం 869.8 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 140.9890 టీఎంసీలుగా నమోదైంది. జలాశయం ఎగువన పోతిరెడ్డిపాడు ద్వారా 2,000, మల్యాల ఎత్తిపోతల నుంచి హెచ్ఎన్ఎస్ఎస్‌కు 2,363, రేగుమాన్ గడ్డ నుంచి ఎంజీకెఎల్‌ఐకు 1,600 క్యూసెక్కుల నీటిని విడు దల చేశారు. శ్రీశైలం భూగర్భ కేంద్రంలో పంప్‌మోడ్ పద్ధతిలో 24 గంటల వ్యవధిలో సాగర్ జలాశయం నుంచి శ్రీశైలం జలాశయంలోకి 4,398 క్యూసెక్కుల నీటిని తరలించారు.

సమగ్రంగా పులుల గణన చేయండి


సిబ్బందితో మాట్లాడుతున్న ఎఫ్‌డీ

అమ్రాబాద్: నల్లమల రాజీవ్ టైగర్ ప్రాజెక్టు పరిధిలో ఈనెల 22నుంచి పులుల గణనను సమగ్రంగా నిర్వహించాలని అటవీశాఖ ఫీల్డ్ డైరెక్టర్ వినోద్ కుమార్ సిబ్బందిని ఆదేశిం చారు. నల్లమలలో చేప ట్టబోయే పులుల గణన కోసం అనుసరించాల్సిన పద్ధతులను వివరించేందుకు మంగళవారం అమ్రా బాద్‌కు వచ్చిన ఎఫ్‌డీ ముందుగా స్థానిక ఫారెస్టు కార్యాలయంలో రికా ర్డులను పరిశీలించారు. అనంతరం ఫీల్డ్ అధికారులతో మాట్లాడారు. పులుల గణనను నిర్దేశించిన దాని ప్రకారం పగడ్బందీగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా వన్యప్రాణుల రక్షణ బాధ్యతను అందరు గుర్తెరిగేలా ప్రచారం చేయాలని కోరారు. ఎఫ్‌డీ వెంట ఎఫ్ఆర్ఓ ప్రభా కర్, డిప్యూటీ రేంజర్ లచ్చిరాం ఉన్నారు.

కిట్లు వచ్చేశాయ్!



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: కస్తూర్బా విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఈ మేరకు వారికి హెల్త్ హైజానిక్ కిట్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ కిట్‌లో రెండు నెలలకు సరిపడా టూత్‌పేస్ట్, ఒక బ్రష్, టంగ్ క్లీనర్, షాంపులు, కొబ్బరినూనె, బొట్టు బిళ్లలు, హెయిర్ బ్యాండ్లు, రిబ్బన్లు, చేతులు శుభ్రం చేసుకునే లిక్విడ్, మూడు స్నానం సబ్బులు, రెండు బట్టల సబ్బులు, దోమల నివారణ లిక్విడ్‌తో పాటు శానిటరీ న్యాప్‌కిన్ వంటి 15 రకాల వస్తువులు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని 25 కేజీబీవీలు, మూడు మోడల్ స్కూ ళ్లలోని 4,741 మంది విద్యార్థినులకు పంపిణీ చేసేందుకు ఈ కిట్లు మంగళవారం డీఈఓ కార్యాలయానికి చేరాయి. కిట్ల పంపిణీని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి బుధవారం జడ్చర్ల కేజీ బీవీలో ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.

ఏకతాటిపై ఉండి భూములు కాపాడుకోండి


మాట్లాడుతున్న నంద్యాల నర్సింహారెడ్డి

చారకొండ: మండలంలోని గోకారం వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్ కోసం భూములు ఇవ్వొవద్దని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గోకారం గ్రామపంచాయతీ వద్ద భూనిర్వాసితులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిండి–ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్ల ఎక్కడికి వెళ్తాయని ప్రశ్నించాలన్నారు. ఏ అధికారి వచ్చినా అందరూ ఏకతాటిపై ఉండాలని, ప్రాణాలనైనా అడ్డుపెట్టుకుని భూములు కాపాడుకోవా లన్నారు. భూనిర్వాసితుల తరుపున ప్రభుత్వంపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 2017 భూసేకరణ చట్టం కోసం 123 జీఓ భూనిర్వాసితులకు వ్యతిరేకంగా ఉందన్నారు. భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, గుడికి గుడి, బడికి బడి, ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ గోజిరెడ్యానాయక్, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ భాస్కరాచారి, నాయ కులు బండపల్లి బాలస్వామి, పర్వతాలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ డైరీ ఆవిష్కరణ

వనపర్తి విద్యావిభాగం: పీఆర్‌టీయూటీ ఎస్ డైరీని మంగళవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్, నాయకులు రవికుమార్‌రెడ్డి, వరప్రసాద్ రావు, బి.వరప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న నిరంజన్‌రెడ్డి

విత్తన పత్తి నిల్వల గోదాం సీజ్


గోదాంలో అనధికారికంగా నిల్వ చేసిన సీడ్ విత్తనాలు

రూ.6.73కోట్ల సరుకు స్వాధీనం

గద్వాల రూరల్: అక్రమాలకు అడ్డాగా మారిన నడిగడ్డలో మరో మారు అనుమతులు లేని విత్తన పత్తి నిల్వలు భారీగా పట్టు బడ్డాయి. వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జోగుళాంబ గద్వాల జిల్లాలో రైతులే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న వారెందరో ఉన్నారు. జిల్లా ఆవిర్భావం తర్వాతా విస్తృతంగా పోలీసు, వ్యవసాయశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించినా అక్రమ దందాలు ఆగడం లేదు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఓ గోదాంలో కాలం చెల్లిన ఎరువులు పట్టుబడ్డాయి. మళ్లీ మంగళ వారం తాజాగా ఎలాంటి అనుమతి లేకుండా నిల్వ ఉంచిన సీడ్ పత్తి విత్తనాలు వ్యవసాయశాఖ అధికారులకు భారీగా పట్టుబడ టం ఆందోళన కలిగించిన విషయం. వాటికి ఎలాంటి పత్రాలు లేక పోవడం, నేరుగా ప్రభుత్వ మార్కెట్‌యార్డులో ఉన్న గోదా లోనే ఎలాంటి అనుమతి లేకుండా నిల్వ చేయడం పలు అను మానాలకు తావిస్తోంది.

4,064 బస్తాల పత్తి విత్తనాలు పట్టివేత

జిల్లా కేంద్రంలో మార్కెట్‌యార్డులో ఉన్న ప్రభుత్వ గోదాంలో శ్రీరామా అగ్రి జెనెటిక్ ప్రైవేటు లిమిటెడ్‌కు సంబంధించిన రూ.6.73కోట్లు విలువ చేసే 4,064 బస్తాల పత్తి విత్తనాలు పట్టు బడ్డాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన పత్తి పంటలను సంబంధిత ఆర్గ నైజర్ల ద్వారా జిన్నింగ్ ఆడించిన అనంతరం సంబంధిత కంపె నీలు స్వాధీనం చేసుకొని ప్రాసెస్ చేసి విత్తనం పాస్ లేదా ఫెయిలా అనేది తెల్చాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ పట్టుబడ్డ పత్తి విత్తనాలు కేవలం జిన్నింగ్ మాత్రమే పూర్తయింది. కంపె నీలు ఆ విత్తనం తీసుకెళ్లి సంబంధిత వ్యవసాయ శాఖ అనుమ తితో లైసెన్స్ పొందిన ప్రాంతంలో నిర్ణీత ప్రదేశంలో ప్రాసె సింగ్, స్టోరేజీ, ప్యాకింగ్ చేయించాల్సి ఉంటుంది. అలా కాకుండా శ్రీరామ అగ్రి జనటిక్ ప్రైవేటు లిమిటెడ్ వారు రైతుల నుండి సేకరించి సీడ్ విత్తనాలను జిన్నింగ్ మిల్లుల్లో ఆడించి మార్కెట్‌యార్డు గోదాంలో నిల్వ చేశారు. గోదాంలో ప్యాకింగ్ చేసే సంచులుండటం, రంగులు ఉండటం పలు అనుమానాలకు తావిస్తుంది. కాగా విత్తనాలకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేవని విత్తనాలు ఎక్కడి నుంచి తీసుకొచ్చారనేది ఎలాంటి ఆధారాలు లేవని ఏడీఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి తెలిపారు. వాటిని సీజ్ చేయడం జరిగిందని, పూర్తిస్థాయి విచారణ జరిపి విత్తన చట్టం 1983 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.


రికార్డులు తనిఖీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

'మా ఊరు'



వేణుగోపాలస్వామి ఆలయం

- తపస్సు చేసే వారితో అప్పట్లో కిటకిట!
- శైవక్షేత్రాలు, సహజమైన జలపాతాలకు నెలవు
- భారీ ఏకశిలా స్తంభం ప్రత్యేక ఆకర్షణ
- ప్రతాపరుద్రుడి కాలం నాటి కోట బురుజు
- మన్ననూర్‌లో ప్రత్యేకతలెన్నో..

మునులు మెచ్చిన ఊరు

మన్ననూర్(అచ్చంపేట): మునులు(స్వాములు, సన్యాసులు, ఋషులు)తపస్సు చేసుకునేందుకు అనుకూలంగా ఉండడంతో పలువురు ఈ ఊరికి వచ్చే వారట. దీంతో అలా వచ్చే వారి సంఖ్య పెరగగా మునుల ఊరుగా పేరు పడింది. ఆ తర్వాత కాలంలో రూపాంతరం చెందుతూ జనసంచారం పెరగడం, నివాస గృహాలు నిర్మించడంతో మన్ననూర్‌గా వ్యాప్తి చెందుతుంది. ఇలా మార్పు చెందిన మన్ననూర్ చరిత్ర, ఇక్కడి ప్రత్యేకతలపై ప్రత్యేక కథనం..

జన సంచారమే లేదు..

19వ శతాబ్దంలో నిజాం ప్రభువులకు ముందు ఈ ప్రాంతం జన సంచారానికి ఆమోదయోగ్యంగా ఉండేది కాదు. శ్రీశైలం పుణ్యక్షేత్రంకు ఉత్తర దిక్కుగా పిలువబడే ఉమామహేశ్వరం కొండలతో పాటు అనేక శివలింగాలకు ఈ ప్రాంతం నిలయం. గ్రామ పరిసర ప్రాంతాల్లో లొద్దిమల్లయ్య, సలేశ్వరం, మల్లెల తీర్థం, బౌరాపూర్ చెరువు, అక్కమ్మ బెలం వంటి శైవ క్షేత్రాలతో పాటు సహజ సిద్ద జలపాతాలు అనేకం ఇక్కడ కలిగిఉన్నాయి. వీటిని అనుసరిస్తూ పరిసర ప్రాంతాల్లో మునులు ఏళ్ల తరబడి తపస్సు చేసుకునేందుకు ఇష్టపడేవారని చరిత్ర చెబుతుంది. గ్రామంలోని మల్లయ్య గుట్ట కింది భాగంలోని కన్నీరయ్య ఆలయం నుంచి శ్రీశైలం పుణ్య క్షేత్రం వరకు అప్పట్లో సొరంగ మార్గం ఉండేదని, అదేవిధంగా ఆలయం ఎదుట పెద్ద కోనేరు ఆపక్కనే పెద్దపెద్ద కోట బురుజులు ఉండేవి. కాల క్రమేణ అవి శిథిలమయ్యాయి. అందుకు సంబంధించిన ఆనవాళ్లు చూడాలనుకునే ప్రకృతి ప్రియులకు నేటకీ ఇక్కడ దర్శనమిస్తాయి.



ఆలయం పక్కనే కోట బురుజు

22అడుగుల ఏకశిలా స్తంభం

కాకతీయుల కాలంలో గ్రామంలో నిర్మించిన వేణుగోపాలస్వామి ఆలయం ఎదుట 22అడుగుల ఏకశిలా స్తంభం ఉంది. ఈ స్తంభం భూమిలో పాతబడి ఉండటం కాకుండా పూర్తిగా నేలపైనే ఉందని, అప్పట్లో స్తంభం కింది నుంచి దారం ఇటు నుంచి అటు తీసే విధంగా ఉండేదని అంటుంటారు. ఈ స్తంభం అప్పటికాలంలో ఒకానొక పుణ్య స్త్రీ మూర్తి(ప్రతివత) కాలు మీద కాలు వేసుకుని తన చంటి పిల్లవాడికి పాలు పడుతూ ఒంటి చేతితో పైకి లేపిందని ప్రతీతీ. చరిత్ర కలిగిన ఆలయం ప్రస్తుతం ఆదరణకు నోచుకోవడం లేదు.

స్వచ్ఛందంగా అభివృద్ధి

గతేడాది ఆలయ కమిటీ అధ్యక్షుడు మంగళగిరి శంకర్‌జీ సమక్షంలో స్వచ్ఛందంగా అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామంలో ప్రాచుర్యం కలిగిన జూలూరు వంశీయులు ఆలయం లోపలి భాగంలో సుమారు రూ.3.50లక్షలు వెచ్చించి బేతంచెర్ల బండలు వేయించడంతో పాటు భక్తుల సౌకర్యార్థం తాగునీటి ట్యాంకును నిర్మించారు.

ప్రతాపరుద్రుడి కోట

నల్లమల ముఖద్వారంగా ప్రతాపరుద్రుని కోట దిగువ భాగంలో విశాలమైన ముఖద్వారం ఉంటుంది. అక్కడి నుంచి రాతి గోడతో నిర్మించిన దారి రాయలగండి వరకు సుమారు 20కిలో మీటర్ల మేరకు ఉంటుంది. కోటలో అనేక కట్టడాలు ఉండేవి గుప్తనిధుల పేరుతో తవ్వకాలు చేయడంతో ప్రస్తుతం అవి పూర్తిగా అంతరించి పోయాయి. కోట కింది భాగంలోని కోనేరులో ఇప్పటికీ వేసవిలో కూడా సంవృద్ధిగా నీరు ఉంటుంది.



ప్రతాపరుద్రుడి కోట ముఖద్వారం



శిక్షణ ఆవశ్యకతను కలెక్టర్‌కు వివరిస్తున్న ఫ్యాకల్టీ కుసుమమాధురి (ఫైల్)

జడ్చర్ల టౌన్: జడ్చర్ల మండలం మాచారం గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు యునైటెడ్ నేషన్స్(ఐక్యరాజ్య సమితి) నార్వే సహకారంతో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్రాజెక్ట్ నిర్వహిస్తుంది. ముఖ్యంగా మహిళా సుస్థిర సాధికారత లక్ష్యంగా ప్రాజెక్ట్ కొనసాగుతుంది. అందులో భాగంగానే మాచారంలో మహిళలకు మూడురోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే ప్రాజెక్ట్‌లో భాగంగా ఇటీవలే గ్రామస్తుల బృందం మల్కాపూర్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధ్యయనం చేశారు. తెలంగాణ జిల్లాల్లో ప్రాజెక్ట్ కోసం రెండు గ్రామాలను ఎంపిక చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ఒక గ్రామం కాగా మహబూబ్‌నగర్ జిల్లాలో మాచారం గ్రామాన్ని ఎంపిక చేశారు. రెండు గ్రామాల్లో విడతల వారీగా యువతీ యువకులు, మహిళలు, గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో

ఇప్పటికీ కార్యక్రమాలు ప్రారంభం కాలేదు. అయితే మ
రంలో గతేడాది ఆగస్టు నుంచి కార్యక్రమాలను నిర్వహి
వస్తున్నారు. అందులో భాగంగానే మొదటి విడతగా
గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ పూర్తికాగా గత వారం మ
లకు నాయకత్వ లక్షణాలు, బాధ్యతలపై మూడు రోజు
శిక్షణ ఇచ్చారు. మరో 9శిక్షణలు ఇవ్వాల్సి ఉంది. మార్చి
నెలాఖరు నాటికి అన్ని కమిటీలకు శిక్షణ పూర్తిచేసేలా ప్ర
శికలు రూ
దించ



మాచార
మహిళలక
ఇస్తున్న ఎ
తదితర

రేషన్‌కార్డ్



నూతన రేషన్‌కార్డు కోసం కుటుంబ సభ్యుల ఫొటోతో పాటు అందరి ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో పాటు దరఖాస్తు ఫారాన్ని జతపరిచి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలి. వారు వివరాలను ఆన్‌లైన్ నమోదు చేసి ఉంచుతారు. ప్రభుత్వం కార్డుల జారీ సమయంలో అర్హులకు పంపిణీ చేస్తారు.

కార్డుపోతే..

డూప్లికేట్ రేషన్‌కార్డు పొందడం కోసం నంబర్‌తో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. తహసీల్దార్ గ్రామ రెవెన్యూ అధికారిని విచార నిమిత్తం ఆదేశిస్తారు. ఆయన ఇచ్చే నివేదిక ఆధారంగా తహసీల్దార్ డూప్లికేట్ రేషష్‌కార్డు జారీకి ఆదేశాలు ఇస్తారు.

పాన్‌కార్డ్



నామాకు కార్డు పోస్టు ద్వారా చేరుతోంది.

డూప్లికేట్ కార్డు కావాలంటే

ఈ కార్డు పోతే సంబంధిత ఏజెంట్ దగ్గర కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు పాన్‌కార్డు జిరాక్స్, రెండు కలర్ ఫొటోలు, రెసిడెన్సీ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. కొత్త కార్డు కోసం రూ.90 చెల్లిస్తే సరిపోతుంది. దాదాపు 3 వారాల్లో సూచించిన చిరునామాకు చేరుతోంది. మరిన్ని వివరాలకు
W n లాగిన్ అవ్వాలి.

కొత్తకార్డుకు దరఖాస్తు విధానం

పాన్‌కార్డు కావాలంటే ముందుగా రెండు కలర్ ఫొటోలతో ఆదాయ పన్ను విభాగపు కార్యాలయంలో దరఖాస్తుతో పాటు ఓటరు, ఆధార్ జిరాక్స్ కాపీలను జతపరిచి అందజేయాలి. అధికారులు నిర్ణయించిన చలనా కట్టాలి. దాదాపు 30 రోజుల గడువులోగా దరఖాస్తులో పేర్కొన్న చిరు

కార్డు
కంగా

ప్రతి అవస

- ఏటీఎం, పేటీఎం, క్రెడిట్, గ్రీన్, పాన్, రేషన్, పాస్‌పోర్ట్, ఆధార్‌కార్డ్
- ఏ కార్డు పోయినా తిరిగి పొందడం చాలా సులభం
- తక్కువ సమయం.. రుసుముతో మళ్లీ లభ్యం
- ఇవీ.. ప్రయో'జన' సమాచారం

పెబ్బేరు(కొత్తకోట): ప్రపంచం సాంకేతికం, అభివృద్ధి వైపు పరుగెడుతోంది. ఆ క్రమంలోనే ప్రతి వ్యక్తికీ అవసరాలు పెరుగుతున్నాయి. మెరుగైన సేవలు, అక్రమాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వాలు, పలు సంస్థలు వెసులుబాటుకోసం Wకార్డులు జారీ చేస్తున్నారు. వ్యక్తి వివ

సర
కొం
వా
మైన
వా
పో
Mo



- నడుం బిగించిన మహిళలు
- నార్వే దేశ సహకారంతో ప్రత్యేక ప్రాజెక్ట్
- మహిళా సుస్థిర సాధికారత లక్ష్యంగా గ్రామంలో శిక్షణ
- ప్రతి ఆదివారం 'స్వచ్ఛ కార్యక్రమం'

మోడల్‌గా మాచారం

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రామజ్యోతి కమిటీలకు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో జెండర్ మెయిన్ స్ట్రీమింగ్ శిక్షణలు ఇస్తున్నారు. సమాజంలో ఉన్న స్త్రీ పురుషుల సమానత్వంపై వివరించటంతోపాటు బాధ్యతలు, విధులు, హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. గ్రామజ్యోతిలో తాగునీరు పారిశుద్ధ్య కార్యాచరణ కమిటీ, ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యాకార్యాచరణ కమిటీ, సామాజిక భద్రత, దారిద్ర్య నిర్మూలన, సహజ వనరుల యాజమాన్య, వ్యవసాయ కార్యాచరణ కమిటీ, మౌలిక వసతుల కార్యాచరణ కమిటీలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరగటానికి కేంద్ర బిందువయిన పంచాయతీ పాలకవర్గాలకు ప్రజలను భాగస్వామ్యం చేసే విధంగా చేస్తున్నారు.

మహిళా సాధికారికత కోసం

గ్రామాభివృద్ధిలో మహిళల పాత్రను వివరించటం, మహిళా సభ నిర్వహించి మహిళల పరిస్థితులపై చర్చించటం, శిశు పథకాలు, కౌమార బాలబాలికల పథకాలు, ఇతర సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అన్ని రంగాల్లోనూ పురుషులను సమానంగా ఆర్థిక ఎదుగుదల కోసం అవగాహన కల్పిస్తున్నారు. ప్రాజెక్ట్‌లో భాగంగా ఆసక్తి గల యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పనకు సహకారం అందించనున్నారు.

గ్రామంలో 100శాతం స్వచ్ఛత సాధించేందుకు మహిళలు నడుం బిగించారు. ఇప్పటికే ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించినందున సర్పంచ్, మహిళా సంఘం సభ్యులు తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లే వారిని కలుసుకుని

100శాతం స్వచ్ఛత వైపు..

అడ్డుకుంటున్నారు. నిర్మించిన ఐఎస్ఎల్ వినియోగించాలని నచ్చ చెబుతున్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారు. గతనెల 24న గ్రామ మహిళలు ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గత వారం మహిళలకు ఇచ్చిన శిక్షణ ముగింపు సమావేశానికి హాజరైన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ గ్రామ మహిళలను ప్రశంసించారు.

నెదర్లాండ్‌లో ప్రస్తావన

యునైటెడ్ నేషన్స్ ఆధ్వర్యంలో ఇటీవల నెదర్లాండ్‌లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో మాచారం గ్రామ ప్రస్తావన తీసుకొచ్చినట్లు ప్రాజెక్ట్ ఫ్యాకల్టీ కుసుమ మాధురి వెల్లడించారు. మోడల్ గ్రామంలో తీర్చిదిద్దేందుకు గ్రామాన్ని ఎంపిక చేసి సత్ఫలితాలు సాధిస్తున్నామని ఆ శిబిరంలో చెప్పటంతో ప్రపంచ వ్యాప్తంగా మాచారం గ్రామానికి పేరు లభించింది.



బహిరంగ మలమూత్ర విసర్జన అడ్డుకుంటున్న మహిళలు (ఫైల్)

శిక్షణ, అభివృద్ధే లక్ష్యం



మాచారం గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు యునైటెడ్ నేషన్స్ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేశాం. రాష్ట్రంలో ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు గ్రామాల్లో ప్రాజెక్ట్ కొనసాగిస్తున్నాం. మహిళా సుస్థిర సాధికారికత, గ్రామజ్యోతి కమిటీలకు తగిన శిక్షణ ఇచ్చి అభివృద్ధి పథంలో పయనించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– రాజేశం, ప్రాజెక్ట్ ఎస్ఆర్‌పీ, హైదరాబాద్

ఎన్నో విషయాలు తెలుసుకున్నాం



ప్రాజెక్ట్‌లో ఇస్తున్న శిక్షణ ద్వారా మా బాధ్యతలు తెలియవచ్చాయి. మల్కాపూర్ గ్రామం సందర్శించిన తర్వాత మా గ్రామాన్ని స్వచ్ఛ, హరితహారం 100శాతం పూర్తిచేసేందుకు మహిళలందరం బాధ్యతగా స్వీకరించాము. అన్ని రంగాల్లోనూ మావంతు పాత్ర పోషించేందుకు అవగాహన కలిగింది.

– శ్రీదేవి, గ్రామ సంఘం అధ్యక్షురాలు

సమష్టి బాధ్యతతోనే..



గ్రామజ్యోతి కమిటీలకు ప్రాజెక్ట్‌లో ఇస్తున్న శిక్షణ ద్వారా మాకు పనిభారం తగ్గుతుంది. అందరిని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు చేయటం వల్ల సమిష్టి బాధ్యతతో గ్రామం త్వరితగతిన అభివృద్ధి చెందుతుంది. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు అందరి బాధ్యతలు తెలుసుకునే అవకాశం ప్రాజెక్ట్ ద్వారా లభించింది.

– ఇందిర, కార్యదర్శి, మాచారం

సద్వినియోగం చేసుకుంటాం



అన్ ఉమెన్ ప్రాజెక్ట్‌కు మా గ్రామం ఎంపికవటం అదృష్టంగా భావిస్తున్నాం. ప్రాజెక్ట్‌ను అన్ని విధాలుగా సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం. పదవీకాలం ముగిసినా భవిష్యత్‌లో మేం గ్రామాన్ని అభివృద్ధి పర్చేందుకు మా వంతు భాగస్వామ్యం అందిస్తాం.

– అనురాధ, సర్పంచ్, మాచారం

...పోయిందా.. ...రోద్దు!

...రానికి ఓ కార్డు

...రాలు, చిరునామా ఇతర అంశాలతోపాటు బార్ కోడ్‌తో రూపొందించిన పలు కార్డులు అందరి జీవన గమనంలో భాగస్వామ్యం అవుతున్నాయి. అయితే అనుకోకుండా పర్స్ పోయినప్పుడు, దొంగిలించినపుడు, జిరాక్స్ తీసుకునే సందర్భంలో మరిచిపోయినప్పుడు, ఇతర కారణాలతో కార్డులు దూరమైనప్పుడు అందరిలోనూ ఆందోళన ఉంటుంది. కానీ కంగారు పడాల్సిన అవ...ం లేదు. పాత కార్డు పోయినా ...త సమయం, తక్కువ ఖర్చుతో ...టిని తిరిగి పొందవచ్చు. అవసర...ౌ కార్డులకు ఎలా దరఖాస్తు చేసుకో...ి.. వాటి ఉపయోగం.. అవి ...గొట్టుకుంటే ఎలా పొందాలనే వివ...ను తెలుసుకుందాం..

పాస్ పోర్ట్ దరఖాస్తు విధానం



ముందుగా దరఖాస్తుదారుడికి సంబంధించిన రెండు ఫొటోలు, 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు వివరాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్ ఆధారంగా ఆన్‌లైన్‌లో ꠲ꠡꠦ. pꠦటటఞౌట్ట.ꠡꠋౌꠝ అనే వెబ్‌సైట్ ఆధారంగా వివరాలను నమోదు చేసుకోవాలి. తెలంగాణలో ఉన్న ఆయా కార్యాలయాల వారీగా మనకు అవసరమైన చోట దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలను విచారణ నిమిత్తం ఆ జిల్లా ఎస్పీ కార్యాలయానికి పంపుతారు. అక్కడ నుంచి స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దరఖాస్తుదారుడి వివరాతో ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విచారణ చేసి ఎస్పీకి నివేదిక అందజేస్తారు. వారు అక్కడి నుంచి పాస్‌పోర్టు అధికారికి పూర్తి స్థాయిలో నివేదిక పంపుతారు. దరఖాస్తులో పేర్కొన్న చిరునామాకు పోస్టు ద్వారా చేరుకుంటుంది.

డూప్లికేట్ పొందడం ఇలా..
పాస్‌పోర్టు పోతే ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. వారు విచారణ చేసి లభించకపోతే నాన్‌ట్రేస్ ధ్రువపత్రం జారీ చేస్తారు. అనంతరం పాస్‌పోర్టు అధికారి పేరిట ఆన్‌లైన్ ద్వారా దాదాపు రూ. 1500 చెల్లించాలి. ఈ రెండింటి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి. ఆ శాఖా ప్రాంతీయ అధికారి విచారణ చేసి డూప్లికేట్ పాస్‌పోర్టు జారీ చేస్తారు. ఇందుకు మూడు నెలల సమయం పట్టవచ్చు. తాత్కాల్ పాస్‌పోస్టు కోసం నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించాలి.

డ్రైవింగ్ లైసెన్స్



కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల్లో ప్రభుత్వం కేటాయించిన రుసుంతో పాటు ఆధార్‌కార్డు, 10వ తరగతి మార్కుల జాబితా, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ జిరాక్స్, రెండు కలర్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలి. స్థానిక ఆర్టీఏ కార్యాలయంలో నిర్వహించే టెస్ట్‌లో ఉత్తీర్ణత పొందితే ఎల్ఎల్ఆర్ జారీ చేస్తారు. అనంతరం టెస్ట్ డ్రైవింగ్‌లో పాసైతే దాదాపు 15 రోజుల గడువులోగా లైసెన్స్ చేతికి అందుతుంది.

లైసెన్స్‌పోతే.. డ్రైవింగ్ లైసెన్స్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. వారు అందించే నాన్ ట్రెస్ సర్టిఫికేట్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన దరఖాస్తుతో స్థానిక ఆర్‌టీఓ కార్యాలయంలో అందించాలి. మరిన్ని వివరాలకు www.tr.transport.orf.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.

ఆధార్ కార్డు కోసం..



ఆధార్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా నివాస ధ్రువపత్రంతో పాటు రెవెన్యూ అధికారి సంతకం తప్పనిసరి. దరఖాస్తుతో పాటు వీటిని జతపరిచి మీ సేవా కేంద్రంలో నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించి ఐరిస్ తీయించుకోవాలి. 30రోజుల్లోగా దరఖాస్తులో పేర్కొన్న చిరునామాకు పోస్టు ద్వారా కార్డు వస్తుంది.

డూప్లికేట్ కోసం..
ఈ కార్డు పోతే టోల్‌ఫ్రీ నంబర్ 18001801947కు కాల్ చేసి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాలి. ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేకుండానే కొత్త కార్డు మళ్లీ పోస్టులో మన చిరునామాకు వస్తుంది. hep@uid.gov.in వెబ్‌సైట్‌లో సమాచారం పొందే అవకాశం ఉంది.

ఓటరు గుర్తింపు కార్డుకు..



18 సంవత్సరాలు నిండిన యువత వారి కలర్ ఫొటోలతో దరఖాస్తు ఫారాన్ని భర్తీ చేసే కాత్ లెవల్, గ్రామ రెవిన్యూ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. వారు విచారణ చేపట్టి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేస్తారు. ఎన్నికల కమిషన్ పూర్తి వివరాలను పరిశీలించి కార్డును జారీ చేస్తుంది. కార్డు బూత్ లేవల్, గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందవచ్చు.

డూప్లికేట్ పొందడం ఇలా:
కార్డును పోతే పోలింగ్ బూత్, కార్డు నెంబర్‌తో రూ.10 చెల్లిస్తే మీ సేవలో మళ్లీ కార్డును పొందవచ్చు. నెంబర్ ఆధారంగా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే ఈ కార్డును ఉచితంగా అందజేస్తారు. www.coeap.in వెబ్‌సైట్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చు.

ఏటీఎం కార్డ్



ప్రస్తుతం బ్యాంక్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికీ ఏటీఎం కార్డ్ ఎంతో అవసరం. ఇందుకోసం సంబంధిత బ్యాంక్‌లో బ్యాంక్ ఖాతా నమోదు సమయంలోనే తెలియజేసిన వివరాలతో సంబంధించిన బ్రాంచ్ మేనేజర్‌కు దరఖాస్తు చేసుకుంటే వారు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. దాదాపు 10 రోజుల గడువులోగా దరఖాస్తులో పేర్కొన్న చిరునామాకు పోస్టు ద్వారా వస్తుంది. ఒకవేళ పాత ఖాతాలకు కార్డులు లేకపోయినా మరో దరఖాస్తు ఇచ్చి కార్డు పొందవచ్చు.

తిరిగి పొందడం ఇలా..
కార్డు పోగొట్టుకున్న వారు వెంటనే బ్యాంక్ వినియోగదారుల సేవా కేంద్రంలో ఫిర్యాదు చేయాలి. వారు అడిగిన పూర్తి సమాచారం అందించి కార్డును బ్లాక్ చేయించాలి. ఆ తరువాత వారిచ్చే ఫిర్యాదు నెంబర్‌ను సంబంధిత బ్యాంక్ మేనేజర్‌కు తెలియజేయాలి. ఈ విషయాన్ని నిర్ధారించిన తరువాత కొత్త కార్డును జారీ చేస్తారు.

కొత్త ఏడాదిలో అంతా మంచి జరగాలి : అరుణ


విద్యార్థికి ల్యాప్‌టాప్ అందిస్తున్న ఎమ్మెల్యే

గద్వాల: నూతన సంవత్సరం 2018లో అన్నివర్గాల ప్రజలకు మంచి జరగాలని ఎమ్మెల్యే డీకే అరుణ ఆకాంక్షించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో కలిసిన వివిధ వర్గాల ప్రజలతో ఆమె మాట్లాడారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. అనంతరం వివిధ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గద్వాల మండలం శెట్టిఆత్మకూర్‌కు చెందిన విద్యార్థికి ఎమ్మెల్యే, ఉచితంగా ల్యాప్‌టాప్ అందజేశారు. చైర్‌పర్సన్ కృష్ణవేణి, పీసీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, నాయకులు వెంకట్రాములు, నాగేందర్‌యాదవ్, డీటీడీసీ నర్సింహులు, రామాంజనేయులు, సుదర్శన్, అశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.

పెబ్బేరు మార్కెట్‌కు పక్క రాష్ట్రాల వ్యాపారులు


వేరుశనగను పరిశీలిస్తున్న వ్యాపారస్తులు

పెబ్బేరు: స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో వేరుశనగ కొనుగోలుకు మంగళవారం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వ్యాపారులు పరిశీలించినట్లు చైర్మన్ బుచ్చారెడ్డి తెలిపారు. గత ఏడాది నుంచి మార్కెట్ ప్రారంభం కావడంతో ఇక్కడికి రైతులు వేరుశనగను ఎక్కువగా తీసుకువస్తున్నారు. క్వింటా సుమారు రూ.4670 పలుకుతోంది. మార్కెట్ ట్రేడర్స్ ద్వారా షేరింగ్ చేసుకోవడానికి చర్చించుకున్నారని చైర్మన్ తెలిపారు.

జూన్ నాటికి మినీ ట్యాంక్‌బండ్‌లు పూర్తి చేస్తాం


పనులను పరిశీలిస్తున్న అధికారులు

మరికల్: ఉమ్మడి జిల్లాలో జూన్ చివరి నాటికి మినీ ట్యాంక్‌బండ్‌ల పను లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఈ ఆనంద్ సాగర్ చెప్పారు. మంగళవారం మరికల్ మినీట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను ఆయన తనిఖీ చేశారు. ఆనకట్ట వెడల్పు పనులను పరిశీలించారు. పర్యాటకుల సందర్శన కోసం మరికల్, మఖ్తల్ ట్యాంక్‌బండ్ నిర్మాణాలను మార్చి నాటికి పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు. మహబూబ్‌నగర్ పెద్దచెరువు వద్ద పనులు 90శాతం పూర్తయ్యాయని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70శాతం పనులు చేశామన్నారు. ఈఈ మోహన్‌గౌడ్, డీఈఈ ఎల్లయ్య, ఏఈ మంగారెడ్డి పాల్గొన్నారు.

లౌకిక, ప్రజాస్వామ్యమే లక్ష్యంగా మహాసభలు


పోస్టర్ విడుదల చేస్తున్న హరగోపాల్ తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్ : దేశంలో లౌకిక, ప్రజాస్వామ్యం స్థాపన లక్ష్యంగా జిల్లా కేంద్రంలో మహాసభలు నిర్వహిస్తామని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ కార్యాలయంలో విప్లవ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 13, 14తేదీల్లో జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో విప్లవ రచయితల సంఘం 21వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పోస్టర్ విడుదల చేశారు. విరసం నాయకులు పాణి, ఇక్బాల్, ఉదయ్‌మిత్ర, హైమావతి, సత్యనారాయణ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, బాల్‌కిషన్, వామన్‌కుమార్, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయం


కూలీలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

పాన్‌గల్: అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని గోప్లాపూర్, చింతకుంట గ్రామాల్లో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌ను అమలుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. దేశంలో ఎక్కడా ఇలా అమలు చేయలేదన్నారు. రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి పథకాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించి డబ్బులు వృథా చేసుకోవద్దని మంత్రి జూపల్లి అన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో శిక్షణపొందిన ఉపాధ్యాయులు ఉండటంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. చింతకుంట గ్రామంలో దినపత్రికలు వేయిస్తానని, విద్యార్థులకు ట్యూషన్ బోధించేందుకు బోధకుల ఏర్పాటు కోసం తన సొంతనిధుల నుంచి రూ.లక్ష అందజేస్తానని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు, గిట్టుబాటు ధర అందించేందుకు రైతు సమన్వయ సమితులు కృషి చేయాలన్నారు.

కూలీలతో మాట్లాడిన మంత్రి జూపల్లి

మాందాపూర్, చింతకుంట గ్రామాల మధ్యలో వేరుశనగ పంటను కోస్తున్న కూలీలతో కొద్దిసేపు ముచ్చటించారు. దిగుబడి, కూలీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు.

నాయకుల పట్టింపుపై మంత్రి ఆగ్రహం

మండలంలోని గోప్లాపూర్‌లో సర్పంచ్, మాజీ ఎంపీటీసీ వర్గాల మధ్య విభేదాలతో పట్టింపులకు పోవడంపై మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామ బస్టాండ్ చౌరస్తాలో కొద్దిసేపు ఆగారు. సర్పంచ్‌వర్గం వారు మంత్రి దగ్గరికి రాగా, మాజీ ఎంపీటీసీ వర్గం కోసం చౌరస్తాలోనే 20నిమిషాల వరకు వేచి చూశారు. వారు రాకపోవడంతో మంత్రి గ్రామం నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జయరాములుసాగర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు లక్ష్మి, కృష్ణాయాదవ్, ఎంపీటీసీలు కిరణ్‌కుమార్‌గౌడ్, రాంచందర్‌యాదవ్, నాయకులు గోవర్ధన్‌సాగర్, తిరుపతయ్యసాగర్ పాల్గొన్నారు.

ఎ ఫర్ ఆపిల్.. బి ఫర్ బాల్

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఇంగ్లిష్ మీడియం బోధన

- ముందుగా ఐదు కేంద్రాల్లోనే అమలు
- నేడు కలెక్టర్ చేతులమీదుగా ప్రారంభం



కలెక్టర్ ప్రారంభించనున్న గోవన్‌గడ్డ అంగన్‌వాడీ కేంద్రం

మహబూబ్‌నగర్ రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లిష్ మీడియం చదువులు ప్రారంభిస్తున్నారు. ఈ మేరకు కలెక్టర్ రొనాల్డ్‌రోస్, మహబూబ్‌నగర్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని 125 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకున్నారు. శిక్ష శ్రీ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో ఇప్పటికే అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇప్పించారు. కేంద్రాలలో ఇంగ్లిష్ చదువులు చెప్పేందుకు టీచర్లు సిద్ధంగా ఉన్న తరుణంలో కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం గోవన్‌గడ్డ తండాలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించనున్నారు.

ఇప్పటికే సత్ఫలితాలు..

జిల్లాలోని నారాయణపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రారంభించిన ఇంగ్లిష్ మీడియం సత్ఫలితాలు ఇస్తుండడంతో మహబూబ్‌నగర్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో అమలుచేయాలని కలెక్టర్ నిర్ణయించారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు చిన్నవిగా ఉండడం వల్ల, పెద్ద భవనాల్లోకి మార్చాలని, సమీపంలోని అంగన్‌వాడీలను ఆ కేంద్రంలోనే నిర్వహించాలని సన్నాహాలు చేస్తున్నారు. పట్టణంలోని పలు వీధుల్లో ఉన్న రెండు, మూడు కేంద్రాలను ఒకేచోటకు చేర్చనున్నారు. అక్కడ చిన్నారులకు ఇంగ్లిష్ మీడియంలో బోధించేలా చర్యలు తీసుకోనున్నారు.

భారీగా వచ్చిన కందులు

దేవరకద్ర: దేవరకద్ర మార్కెట్‌కు మంగళవారం కందులు పోటెత్తాయి. దాదాపు మూడు వేలపై చిలుకు బస్తాల కందులు తీసుకువచ్చారు. రెండు రోజులుగా సెలవు కారణంగా కొనుగోళ్లను నిలిపివేయడంతో మంగళవారం పెద్ద మొత్తంలో కందులు అమ్మకానికి వచ్చాయి.

నేడు ఉల్లిపాయల బహిరంగ వేలం

దేవరకద్ర మార్కెట్‌లో బుధవారం ఉల్లిపాయల బహిరంగ వేలం జరుగుతుంది. గత వారం గరిష్టంగా రూ.3600 వరకు ఉల్లి ధరలు పలికాయి. ఈ వారం పెరుగుతాయా లేదా అనేది వేలం తర్వాత తేలనుంది. మంగళవారం ఆముదాలకు గరిష్టంగా రూ.4039, కనిష్టంగా రూ.4030, కందులు గరిష్టంగా రూ.4750, కనిష్టంగా రూ.4450 ధరలు వచ్చాయి.


దేవరకద్రలో కొనుగోలు కేంద్రానికి వచ్చిన కందులు

నడిగడ్డ రైతులపై వివక్ష ఏల?

- తుమ్మిళ్ల రైతులకు రూ.15లక్షల పరిహారం ఇవ్వాలి
- పనులను పరిశీలించిన అఖిలపక్షం నాయకులు


దెబ్బతిన్న పైపులను పరిశీలిస్తున్న నాయకులు

రాజోళి : నడిగడ్డపై తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపుతోందని అఖిలపక్షం నాయకులు విమర్శించారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి రైతులతో మాట్లాడారు. టీఆర్ఎస్ మినహా అన్ని రాజకీయ పార్టీలు, కుల, రైతు సంఘాలు, జేఏసీ నాయకులు కలిసి తుమ్మిళ్ల పనులను పరిశీలించి స్థానికంగా పర్యవేక్షిస్తున్న అధికారులతో చర్చించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. సారవంతమైన భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం కేవలం 7.8లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రూ.15లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్, తోటపల్లి రిజర్వాయర్ల వద్ద రైతులకు ఎకరానికి రూ.10నుంచి రూ.15లక్షల వరకు పరిహారం ఇచ్చి తుమ్మిళ్ల రైతులకు మాత్రం తక్కువగా ఇవ్వడాన్ని పరిశీలిస్తే నడిగడ్డపై పూర్తిగా వివక్ష చూపుతున్నట్లు అర్థమవుతోందన్నారు.

సామర్థ్యం పెంచాలి

తుమ్మిళ్ల పథకం సామర్థ్యాన్ని మల్లమ్మకుంట, జూలకల్, వల్లూర్ రిజర్వాయర్లతో సమానంగా 2టీఎంసీలకు పెంచాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌దొడ్డి వెంకట్రాముడు, రామచంద్రారెడ్డి, గజేంద్ర, వీరబాబు, మధుసూదన్, రాంమోహన్, ప్రకాష్, మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఆంజనేయులు, వెంకటస్వామి, రహిమాన్, నాగేష్, వీరేష్, రంజిత్‌కుమార్, విజయ్‌కుమార్, లాజర్, శాంతరాజు తదితరులు పాల్గొన్నారు.



పంచ్ పడితే పతకమే!



- ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్



సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



> ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

> ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అందని ద్రాక్ష!

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెల్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సోనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

> ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో 'ద్రాక్ష' సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.



నాగర్‌కర్నూల్‌లో

రవి: ఎంసీఏ

రమణ: ఒక్కడు మిగిలాడు

రామకృష్ణ: నేను నాప్రేమ కథ

సాక్షి
నాగర్‌కర్నూల్
బుధవారం | జనవరి | 3 | 2018
మన నాగర్‌కర్నూల్



క్రీడల నిర్వహణ ఏర్పాట్లపై సమావేశం

తాడూరు: ఈ నెల 4, 5 తేదీలలో మండల స్థాయి క్రీడలను ఐతోల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మార్సీలో ఆయా గ్రామాల జీహెచ్‌ఎంలు, హెచ్‌ఎంల సమావేశం నిర్వహించారు. క్రీడల నిర్వహణ అంశాలపై చర్చించారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. రెండురోజులపాటు నిర్వహించే క్రీడలకు ప్రత్యేక ఏర్పాట్లు పరిశీలించాలని ఆయా పాఠశాలల జీహెచ్‌ఎంలు, హెచ్‌ఎంలను కోరారు. జీహెచ్‌ఎంలు పర్వత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభ

తెలకపల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ సాదిక్, సర్పంచ్ నిర్మల మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తున్నామని, విద్యుత్, నీటి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నామన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు, తెలకపల్లిలో అండర్ డ్రైయినేజీ కోసం చర్యలు చేపట్టామన్నారు. ప్రతిఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎంపీడీఓ కాళిందిని, ఉప సర్పంచ్ నరహరి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిధిలోని ఎండబెట్లలో మంగళవారం గ్రామసభ నిరశహించారు. కార్యక్రమానికి సర్పంచ్ సరళ అధ్యక్షత వహించగా పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి హాజరై గ్రామంలోని సమస్యలపై చర్చించారు. పారిశుద్ధ్యం, మంచినీరు, వీధిలైట్లు, హరితహారం, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర అంశాలపై చర్చించారు. ఎస్సీ కాలనీలో అంతర్గతరోడ్ల నిర్మాణానికి నిధులు సమకూర్చే విషయంపై చర్చించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటయ్య, అంగన్‌వాడీ టీచర్లు నిర్మళమ్మ, అరుణజ్యోతి, పద్మ, జ్యోతి, కృష్ణయ్య గౌడ్ పాల్గొన్నారు.



గ్రామ సభలో సమస్యలను తెలుపుతున్న వార్డు సభ్యులు



తిమ్మాజిపేట: మాట్లాడుతున్న సర్పంచ్ కవిత

తిమ్మాజిపేట: గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ కవిత అన్నారు. మంగళవారం తిమ్మాజిపేట పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో తాగునీటి కొరత రాకుండా మీని వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. డ్రైయినేజీలో పూడుకుపోయిన చెత్తచెదారాన్ని కూలీల ద్వారా తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ఆవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రైయినేజీలు నిర్మిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ స్వామి, కార్యదర్శి లక్ష్మీనారాయణ, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేడుసావిత్రీబాయి జయంతి

తెలకపల్లి: సావిత్రీబాయి జయంతిని బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ రాజశేఖర్‌రావు తెలిపారు. మండల ఎమ్మార్సీ భవనం వద్దనున్న సావిత్రీబాయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్, అధికారులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

లింగాయత్ సమన్వయ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్

కందనూలు: లింగాయత్ సమన్వయ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ ముస్తాపురే అధ్యక్షతన మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా వంగూర్ మండలం గాజరకి చెందిన బర్మని మల్లిఖార్జున్‌ను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యా వలంటీర్ల ఎంపిక పూర్తి

తాడూరు: మండలంలో గతంలో విద్యా వలంటీర్లుగా పనిచేస్తున్న వారు వివిధ కారణాల వల్ల వెళ్లిపోయారు. వారి స్థానంలో కొత్తగా 17మంది ఎంపికైనట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 17 గ్రామాల్లోని పాఠశాలలకు వలంటీర్లుగా ఎంపికైన అభ్యర్థులను వారి బయోడాటా పరిశీలించి పంపించామన్నారు. మరో ఆరుగురు విద్యా వలంటీర్లు విధుల్లో చేరాల్సి ఉందన్నారు. 11 మంది మంగళవారం విధుల్లో చేరినట్లు ఆయన తెలిపారు.

ఒక తాటిపైకి రావాలి

నాగర్‌కర్నూల్: 2019లో నిర్వహించే సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలందరూ ఒక తాటిపైకి రావాలని అప్పుడే సరైన న్యాయం జరుగుతుందని జిల్లా పూలే అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు బోనాసి రాంచందర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల నాటికి అన్నిరాజకీయ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీట్ల కేటాయింపులో ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్‌చేశారు. బుధవారం హైదరాబాద్‌లో పూలే అంబేద్కర్ రథయాత్ర ప్రాంభమై నాగర్‌కర్నూల్‌కు చేరుకుంటుందని ఈ రథయాత్ర 10 రోజులపాటు రాష్ట్రమంతటా తిరిగి పూలే అంబేద్కర్ గౌరవా ప్రతిష్టలను చాటుతారని అన్నారు. బుధవారం పూలే సావిత్రిభాయి జయంతి నిర్వహిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో పూలే అంబేద్కర్ జాతర కమాటీ సభ్యులు శ్రీను, రవీందర్‌గౌడ్, కొత్త వెంకటస్వామి, శేఖరయ్య, జయశకర్ పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న గోపాస్‌లక్ష్మణ్

తెలకపల్లి: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా టీమాస్ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని టీమాస్ ఫోరం జిల్లా కోకన్వీనర్ గోపాస్‌లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని జమిస్తాపూర్, చిన్నముద్దునూర్ గ్రామాల్లో టీమాస్‌జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల వారు అత్యధిక సంఖ్యలో ఉన్నారని, వీరికి ప్రభుత్వాలు ఆర్థికంగా తోడ్పాటునందించి ఆదుకున్న పాపాన పోలేదని విమర్శించారు. వర్గాలను చైతన్యం చేసి టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో పోరాటాల వైపు మళ్లించేందుకు గ్రామాల్లో టీమాస్ ఫోరం కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం టీమాస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. జమిస్తాపూర్ టీమాస్ చైర్మన్‌గా చెన్నోజు శ్రీనివాసులు, కన్వీనర్‌గా రామస్వామి, కోకన్వీనర్‌గా వీరస్వామి, గన్నోజు వీరేష్, కత్తి రాముడు, మరో పదిమంది స్టీరింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భాస్కర్, బోయ శ్రీను పాల్గొన్నారు.

ఉత్తమ ఈడీఎం నరేష్‌కు అభినందన



నరేష్‌ను అభినందిస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్: జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్‌ను జిల్లా కలెక్టర్ ఈ.శ్రీధర్ మంగళవారం ఆయన ఛాంబర్‌లో అభినందించారు. టీ–వాలెట్‌లో లుక్ డిజిథాన్ కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాను ఐదో స్థానంలో ఉంచినందుకుగాను గత శనివారం నరేష్‌ను హైదరాబాద్ లోని జేఎన్‌టీయూలో మీ సేవా కమిషనర్ జీటీ వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లాకు మంచిపేరు తెచ్చినందుకుగాను నరేష్‌ను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేలా కృషి చేస్తానని తెలిపారు.

వార్డుల్లో సీసీరోడ్లు వేయాలి

నాగర్‌కర్నూల్: పట్టణంలోని ఒకటీ, రెండు వార్డుల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేయాలని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు కందికొండ గీత డిమాండ్‌చేశారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యాయన యాత్రలో భాగంగా ఒకటి, రెండు వార్డులను సందర్శించారు. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి మాట్లాడారు. గత ముప్పై ఏళ్లుగా కాలనీల్లో గుడిసెల్లో నివాసం ఉంటున్నారని ఆరోపించారు. విద్యుత్ కొరత ఉందని డ్రైయినేజీ సమస్యలు, అంతర్గత వీధులు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని అరోపించారు. కార్యక్రమంలో టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు నర్సింహ, సత్యనారాయణ, యాదయ్య, నాగమణి, లింగమ్మ, శ్రీలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: నూతన సంవత్సరంలో విద్యావ్యవస్థను పటిష్టంగా తీసుకొచ్చేందుకు కార్యాలయ సిబ్బంది సహకరించాలని డీఈఓ జనార్దన్‌రావు కోరారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో కేజీబీవీ ప్రత్యేకాధికారు లు, కార్యాలయ సిబ్బంది, సెక్టోరియల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నారు. పరీక్షల విభాగం అధికారి శ్రీధర్, వరలక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన వేతనాలను అమలు చేయాలి

తెలకపల్లి: ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాలను అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. స్థానిక పీహెచ్‌సీలో ఆశాకార్యకర్తల సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆశా వర్కర్లకు రూ. 6వేల వేతనం అమలు చేయకుండా వారిపై వివక్షత చూపుతుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 17న దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆశా వర్కర్లు పుష్ప, చంద్రకళ, కళావతి, క్ష్మమ్మ పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

తిమ్మాజిపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం పశువులు, గేదెలకు గాలికుంటు నివారణ మందులను పంపిణీ చేశారు. మూడు గ్రూపులుగా ఏర్పడిన పశువైద్యసిబ్బంది ఎదురపల్లి, ఇప్పలపల్లి, మారేపల్లి గ్రామాల్లో పశువైద్య శిబిరాలను నిర్వహించి గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు శివరాజ్, శ్రావణి, సిబ్బంది శ్రీనివాసులు, రవి, స్వామి, నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



డ్రిప్ పరికరాలపై రైతులకు అవగాహన

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిధిలోని మల్కాపూర్‌లో మంగళవారం రైతులకు ఉద్యానవన శాఖాధికారులు అవగాహన కల్పించారు. డ్రిప్‌పద్ధతి ద్వారా, స్ప్రింక్లర్ పద్ధతి ద్వారా నీటి వృథాను అరికట్టడమే కాకుండా తగిన మోతాదులో మొక్కలకు, పంటకు నీరందుతుందన్నారు. హర్టికల్చర్ అధికారులు సౌమ్య, అజయ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB}=\frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90° అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి


$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$

$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2]$
$+ [(BC)^2+ (CP)^2] =$
$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$
$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$
$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$
$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీసిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.



ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$


$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2}=\frac{1}{a^2}+\frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.


Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





పోలీస్ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలి


తిమ్మాజిపేట స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

- గ్రామీణ పోలీసులతోనే నేర నియంత్రణ
- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి
- ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

బిజినేపల్లి రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ వ్యవస్థ నిర్మాణం పారదర్శకంగా ఉండాలని, ప్రతిరోజూ గ్రామీణ పోలీస్ గ్రామాల్లో పర్యటిస్తే నేరాలు నియంత్రించేందుకు దోహదపడతాయని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. మంగళవారం బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, గ్రామీణ పోలీస్ విధులను అడిగి తెలుసుకున్నారు. కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది విధి నిర్వహణలో నేరాలు జరిగినప్పుడు ఆధునిక టెక్నాలజీతోనే కేసును ఛేదించవచ్చని, దానిపైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో భాగస్వామ్యమై పలు కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. గ్రామాల్లో సురక్షితమైన వాతావరణం ఉండేందుకు విలేజ్ కమిటీలు వేసి యువత, మహిళలతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తూ తగాదాలపై పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయాలన్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై డ్రైవర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఎస్సై, సిబ్బందితో ప్రతిరోజూ మూడు గ్రామాలైనా తిరిగి సత్సంబంధాలను ఏర్పాటు చేసుకునేందుకు కార్యాచరణ చేసుకోవాలని సూచించారు. ఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, బిజినేపల్లి ఎస్సై ప్రదీప్‌కుమార్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

తిమ్మాజిపేట స్టేషన్ పరిశీలన

తిమ్మాజిపేట: ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మంగళవారం మధ్యాహ్నం తిమ్మాజిపేట స్టేషన్‌ను పరిశీలించారు. గ్రామీణ పోలీస్ వ్యవస్థ, ఫ్రెండ్లీ పోలీసింగ్ కోసం గ్రామాల్లో తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలు కాపాడడంలో అశ్రద్ధ వహించవద్దని సిబ్బందిని హెచ్చరించారు. తెలంగాణ కాప్ యాప్ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలను భాగస్వాములను చేసి మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలు తగ్గడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

భూసేకరణకు రూ.330కోట్లు అవసరం


మాట్లాడుతున్న కలెక్టర్ ఈ.శ్రీధర్


కలెక్టర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు

నాగర్‌కర్నూల్: మార్చి చివరి నాటికి ప్రాజెక్టుల భూసేకరణకు రూ.330 కోట్లు అవసరమని కలెక్టర్ ఈ.శ్రీధర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ కమిషనర్, ప్రత్యేక ప్రభుత్వ కార్యదర్శి ఎస్‌కే జోషి జిల్లా కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల భూసేకరణకు ఆర్థిక సంవత్సరం చివరివరకు ఎంత బడ్జెట్ కావాలన్న వివరాలను అడిగి తెలుసుకన్నారు. కలెక్టర్ ఈ.శ్రీధర్ సమాధానమిస్తూ జిల్లాలో ప్రాజెక్టులకు భూసేకరణ కోసం ఇప్పటివరకు రూ.126.18 కోట్లు విడుదల చేశామని, ఇందులో ఇప్పటికే రూ.125.86 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి చివరికల్లా కొనసాగుతున్న భూసేకరణకు రూ.330.52కోట్లు అవసరమని తెలిపారు. ఇందులో ఎంజీకేఎల్ఐ, పీఆర్ఎల్ఐ, భీమా, డిండి బ్యాలెన్సింగ్, ఎత్తిపోతల ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ముఖ్యంగా పీఆర్ఎల్ఐ ప్రాజెక్టుకు రూ.133.83కోట్లు అవసరమని, ఇందులో ఇప్పటికే రూ.86కోట్లు అవార్డు పాస్ చేసినట్లు చెప్పారు. వీసీలో జేసీ సురేందర్‌కరణ్, ఆర్డీఓ శ్రీనివాసులు, ఎస్‌డీసీ శ్రీరాములు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

నాగర్‌కర్నూల్: నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ ఈ.శ్రీధర్, జేసీ సురేందర్ కరణ్‌లను కలిసి పలువురు జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ.శ్రీధర్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ఉద్యోగులంతా నూతనోత్సాహంతో పని చేయాలని అన్నారు. కలెక్టర్, జేసీలను కలిసినవారిలో డీఆర్వో మధుసూదన్‌నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖా అధికారి ప్రజ్వల, భూగర్భజలశాఖ అధికారి రమాదేవి, మార్కెటింగ్ శాఖ అధికారి బాలమణి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీఓ సుధాకర్, డీపీఆర్వో రాంమోహన్‌రావు, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రెండురోజుల్లో ఖాతాలు తెరవాలి: డీఆర్వో


మాట్లాడుతున్న డీఆర్వో మధుసూదన్ నాయక్

నాగర్‌కర్నూల్: ఎంపీడీఓలు ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన లబ్ధిదారుల రెండు ఖాతాలను రెండు రోజుల్లో తెరిచేలా చర్యలు తీసుకోవాలని డీఆర్వో మధుసూదన్‌నాయక్ ఆదేశించారు. మంగళవారం ఎంపీడీఓలతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 847యూనిట్లు మంజూరు కాగా వాటికి ఇంటర్వ్యూలు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఎంపీడీఓల ద్వారా, కలెక్టర్‌ల ద్వారా ఉత్తర్వులు మంజూరు చేసినట్లు చెప్పారు. లబ్ధిదారుల రెండు లోన్ అకౌంట్లు రెండు రోజుల్లో తెరిచే విధంగా ఎంపీడీఓలకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఆలస్యం అయితే శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డీపీఓ హరిప్రసాద్, సిబ్బంది సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

నిధులున్నా నిట్టూర్పే!

- వరద తాకిడికి కొట్టుకుపోయిన జీన్‌కుంట అలుగు కల్వర్టు
- కాజ్‌వే నిర్మాణానికి నిధులు మంజూరు
- పనులు ప్రారంభం కాక నిధులు వెనక్కి..
- రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు


అధ్వానంగా జీన్‌కుంట-తుమ్మెన్‌పేట రోడ్డు

బల్మూర్: దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించని చందంగా మారింది ఈ కాజ్‌వే నిర్మాణం. పదేళ్ల క్రితం వరద తాకిడికి కొట్టుకుపోయిన కల్వర్టు నేటికీ మరమ్మతుకు నోచుకోక పోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలంలోని జీన్‌కుంట ఊర చెరువు కింద అలుగు కల్వర్టు 2008లో వరద తాకిడికి కొట్టుకుపోయింది. దీంతో జీన్‌కుంట, తుమ్మెన్‌పేట గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు, ఎడ్లబండ్లు వ్యవసాయ పొలాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

నిధులు మంజూరైనా..

ఇక్కడ కాజ్‌వే నిర్మాణానికి ఐదేళ్ల క్రితం రూ.25లక్షలు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లాయి. రెండేళ్ల క్రితం మరోసారి రూ.కోటి మంజూరు చేశారు. టెండర్లు పిలవకపోవడం, పనులు ప్రారంభించకపోవడంతో ఈ నిధులు వెనక్కి వెళ్లాయి. దాంతో వాహనాలు, ఎద్దుల బండ్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఆరు నెలల క్రితం హైలెవల్ కాజ్‌వే నిర్మాణానికి రూ.కోటి 60లక్షలు మంజూరై టెండర్ పూర్తయినా నేటికీ అగ్రిమెంట్ కుడా చేయించుకోకుండా కాంట్రాక్టర్ కాలయాపన చేస్తున్నారని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

పనులు చేపట్టలేదు



హైలెవల్ బ్రిడ్జి కోసం రూ.1.60కోట్లతో ప్రతిపాదనలు పంపగా నిధులు మంజూర య్యాయని అధికారులు తెలిపారు. అయితే పనులు ప్రారంభించకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయి. కల్వర్టు వద్ద గ్రామ పంచాయతీ నిధులతో తాత్కాలికంగా పనులు చేస్తున్నా ఫలితం ఉండడంలేదు.
– రామన్‌గౌడ్, సర్పంచ్, జీన్‌కుంట

అగ్రిమెంట్ కాలేదు



జీన్‌కుంట ఊర చెరువు అలుగు కింద కాజ్‌వే నిర్మాణానికి నిధులు మంజూరై టెండర్ కూడా పూర్తయింది. కాంట్రాక్టర్ కోర్టు కేసు కారణంగా ఇంక అగ్రిమెంట్ చేయించుకోలేదు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.
– రాబర్ట్, ఏఈ, పీఆర్, బల్మూర్

రోడ్డుపై మురుగు ఇలా.. వెళ్లేదెలా?



బల్మూర్: మండలంలోని గోదల్ గ్రామంలో 6, 7 వార్డుల్లో డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగు రోడ్లపై పారుతుంది. దాంతో గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీలు నిర్మించాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

న్యూస్ బాక్స్

'బాలామృతం'పై తల్లులకు అవగాహన

లింగాల: మండలంలోని రాయవరం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బాలామృతంపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మంజుల మాట్లాడుతూ చంటి పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఇచ్చే బాలామృతం తాపితే ఎలాంటి రోగాలు రావని ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ఇచ్చే అన్ని రకాల పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్లు ఆవిష్కరణ


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉప్పునుంతల: పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ బాలజంగయ్య, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శులు పురుషోత్తం, వెంకటేశ్వర్‌రావు ఆవిష్కరించారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ తోటి ఉపాధ్యాయులకు, ఇతరులకు క్యాలెండర్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, విజయకుమార్, నర్సింహరెడ్డి, శ్రీనివాస్, సుమిత్రాబాయి, కె.నర్సింహారెడ్డి, రాంచంద్రారెడ్డి, బసవయ్య, శ్రీనివాసమూర్తి, దశరథం, చాంద్‌పాషా, లక్ష్మయ్య, బాలమ్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్ ఎన్నికపై హర్షం

అచ్చంపేట రూరల్: బలిజ సంఘం (లింగాయత్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లిఖార్జున్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అచ్చంపేట నగరపంచాయతీ కౌన్సిలర్ జి.శివ, నాయకులు శంకర్, ఆనంద్ తదితరులు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బలిజ సంఘంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు అధిక ప్రాధాన్యం లభించిందని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహాపడిపూజ


అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న మాలధారులు

ఉప్పునుంతల: మండలంలోని మర్రిపల్లి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం నారికేళ గురుస్వామి రామచంద్రయ్య ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహా పడిపూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. 18 మెట్ల పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 18 పర్యాయాలు మాల ధరించిన నారికేళ గురుస్వామి రామచంద్రయ్యను పలువురు స్వాములు, ఇతరులు సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో గురుస్వాములు రమేష్, యాదగిరి, కేవీఆర్ స్వామి, మనోహర్, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాయకులు అనంతరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'టీమాస్' అధ్యయన యాత్ర


మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ దేశ్యానాయక్

లింగాల: ప్రజా సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఈనెల 10వరకు మండలంలోని పలు గ్రామాల్లో 'టీమాస్' అధ్యయన యాత్ర చేపడుతున్నట్లు టీమాస్ జిల్లా కన్వీనర్ దేశ్యానాయక్ అన్నారు. మంగళవారం లింగాల గ్రామ పంచాయతీ ఆవరణలో టీమాస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ యాత్రలో అన్ని కుల సంఘాలు, కార్మికులు, పలు ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే వారు ఈ యాత్రలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలు నేటివరకు అమలు చేయలేదని, మరోసారి ప్రజలను మోసం చేయడానికి అధికార పార్టీ ప్రజల ముందుకు రాబోతుందన్నారు. రఘుపతి, బొట్కరాజు, తగిలి అరుణ్‌కుమార్, బాలరాజు, శ్రీశైలం, ఇస్మాయిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బస్‌షెల్టర్ నిర్మించాలి



బల్మూర్: మండలంలోని కొండారెడ్డిపల్లి స్టేజీ వద్ద బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్టేజీ వద్ద వివిధ గ్రామాల ప్రజలు బస్సుల కోసం నిరీక్షిస్తుంటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – నిరంజన్, కొండారెడ్డిపల్లి

నిధులు మంజూరు చేయాలి



బల్మూర్: మండలంలోని జీన్‌కుంట – లక్నారం మట్టి రోడ్డుపై గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. మూడు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు చేయాలి. సంబంధిత అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టాలి.
– రాజు, జీన్‌కుంట

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం: ఎంసీఏ
సత్యలక్ష్మి: హలో
లక్ష్మి: ఇఈ

అలుగు పారదు..



డ్రెయినేజీలా నిర్మించిన డిండి కుడి కాల్వ

- డ్రెయినేజీని తలపిస్తున్న డిండి కుడి కాల్వ
- అక్కడక్కడా పగుళ్లు
- ఆందోళనలో రైతులు

ఉప్పునుంతల: పాలమూరు రైతులు సాగు నీటి విషయంలో అన్ని రకాలుగా దగా పడుతున్నారనే దానికి సవితి తల్లి ప్రేమను తలపించేలా ఉన్న డిండి ప్రాజెక్టు కుడి కాల్వ పనులే నిదర్శనం. ఏడేళ్ల క్రితం రూ.కోటి 50 లక్షల జపాన్ నిధులతో ఉప్పునుంతల మండలంలోని లత్తీపూర్, గువ్వలోనిపల్లి శివారులోని 330 ఎకరాల పాలమూరు జిల్లా ఆయకట్టుకు సాగునీరందించాలనే లక్ష్యంతో కుడి కాల్వను నిర్మించారు. కాల్వ పనుల తీరు చిన్నపాటి కుంట కింది కాల్వ మాదిరిగా ఉన్నాయి.

నాసిరకంగా పనులు

ఈ కాల్వ పనులు కూడా నాసిరకంగా చేయడంతో పట్టుమని పదేళ్లు గడవక ముందే అక్కడక్కడా పగుళ్లు వచ్చాయి, కాల్వ వెంట నీరు వదిలినా నీరు ఎక్కిపారే పరిస్థితి ఉంది. ప్రస్తుతం డిండి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండినా కుడికాల్వ వెంట నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. దాంతోపాటు వెల్టూరు చెరువు అలుగుపారి తీగలకుంట మీదుగా వచ్చే ఎంజీ కేఎల్ఐ నీరు డిండి కుడి కాల్వ ద్వారా మర్రికుంట నింపుకునే అవకాశం ఉంది. కాల్వ సరిగా లేకపోవడంతో కుంటలోకి నీరు వచ్చే పరిస్థితి లేక రైతులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నల్గొండ జిల్లా అధికారుల ఆజమాయిషీతో..

ప్రాజెక్టు కుడి కాల్వ నిర్వహణ, నీటి విడుదలపై నల్గొండ జిల్లా అధికారుల అజమాయిషీ ఉండటం, ఈ ప్రాంత అధికారులు, ప్రజాప్రతినిధుల పట్టింపులేకపోవడంతో నిర్మించిన చిన్నపాటి కాల్వ ద్వారా నీరు సరిగా పరిస్థితిలో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఆయకట్టు రైతులు ఒక్క సీజన్‌లో కూడా కాల్వ నీటితో పూర్తిస్థాయిలో పంటలు పండించుకోలేదు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రైతుల పక్షాన పోరాడి ఆయకట్టుకు నీరందేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

Zone Guide

నేడు క్యాలెండర్ ఆవిష్కరణ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని రెడ్డి సేవా సంఘం భవనంలో బుధవారం రెడ్డి సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, కోశాధికారి కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని రెడ్డి బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

విద్యావలంటీర్లు హాజరు కావాలి

లింగాల: మండలంలో ఇటీవల రాజీనామా చేసిన విద్యా వలంటీర్ల స్థానంలో కొత్తగా 25మందిని నియమించామని ఎంఈఓ పాడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి కేటాయించిన పాఠశాలల్లో విధులకు హాజరు కావాలని ఆయన సూచించారు. కొత్తగా నియామకమైన విద్యా వలంటీర్ల జాబితా ఎమ్మార్సీ నోటీసు బోర్డుపై ఉంచామని ఆయన పేర్కొన్నారు. వారికి కేటాయించిన పాఠశాలల పేర్లు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు.

గ్యాస్ సమాచారం

అచ్చంపేట రూరల్: భారత్ గ్యాస్ సిలిండర్ కోసం డిసెంబర్ 31న బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు బుధవారం సరఫరా చేస్తారు. వినియోగదారులు తమ సెల్‌ఫోన్ ద్వారా 9440156789 నంబర్‌కు డయల్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పదరలో పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

అమ్రాబాద్: సీఎం కేసీఆర్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ చిత్రపటానికి మంగళవారం పదర మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 24గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రాంబాబునాయక్, తిరుపతయ్యయాదవ్, వెంకటయ్య, ముత్యాలు, లింగం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

24గంటల విద్యుత్ సరఫరా టీఆర్ఎస్ ఘనత కాదు..

అమ్రాబాద్: 24గంటలు విద్యుత్ సరఫరా టీఆర్ఎస్ ప్రభుత్వ ఘనత ఏమీ కాదని కాంగ్రెస్ పాలనలో చేపట్టిన ప్రాజెక్టుల మూలంగానే సాధ్యమైందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు హలరాజుయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన పదరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2015లో కాంగ్రెస్ చేపట్టిన విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టులైన జైపూర్, పులిచింతల తదితర ప్రాజెక్టుల కారణంగా మిగులు విద్యుత్ సాధించినట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు రామలింగయ్యయాదవ్, నాగేష్, అంజి, అయోధ్య, షరీఫ్, తిరుపతి, వెంకటేష్, కిరణ్ తదితరులు ఉన్నారు.

బాధిత రైతుకు ఆర్థికసాయం

దోమలపెంట: చిరుతపులి దాడిలో మృతి చెందిన ఆవు యజమాని కె.శ్రీనుకు రూ.8వేల నష్టపరిహారం అందజేసినట్లు దోమలపెంట డిప్యూటీ ఎఫ్‌ఆర్‌ఓ వాణి తెలిపారు. మంగళవారం దోమలపెంటలో రూ.8వేల చెక్కు బాధిత రైతుకు అందజేశారు. గతేడాది అక్టోబర్‌లో వటువర్లపల్లిలో మేత మేస్తున్న ఆవును చిరుతపులి దాడి చేయడంతో మృతి చెందిన విషయం విదితమే. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది బాలయ్య, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



మాట్లాడుతున్న కౌన్సిలర్ భీమారాణి

అచ్చంపేట రూరల్: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని 17వ వార్డు కౌన్సిలర్ భీమారాణి కోరారు. మంగళవారం పట్టణంలోని టీచర్స్ కాలనీలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భీమారాణి మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేయాలని, ఇంటి వద్దకు వచ్చే నగరపంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని కోరారు. వార్డును స్వచ్ఛ వార్డుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మనోజ, మాతృభూమి వ్యవస్థాపక అధ్యక్షుడు రమాకాంత్, టీఆర్ఎస్ నాయకులు గాదె నర్సింహారెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



వార్డెన్‌తో మాట్లాడుతున్న డీటీడీఓ

అమ్రాబాద్: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీటీడీఓ మంగ్యానాయక్ సూచించారు. మంగళవారం ఆయన స్థానిక ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థుల హాజర్, స్టాక్ రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను అడిగి వసతిగృహంలో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పదో తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదువుకునేలా ప్రోత్సహించాలని వార్డెన్ కాశన్నకు ఆయన సూచించారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



రోడ్డు వెంట ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు

ఉప్పునుంతల: మండలంలోని తాడూరు – ఉప్పునుంతల బీటీ రోడ్డులో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుకు ఇరువైపులా స్తంభాలు పాతడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. కిలోమీటరు మేర స్తంభాలు పాతడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

అవోపా క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న అవోపా నాయకులు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం అవోపా నూతన క్యాలెండర్‌ను సంఘా నాయకులు ఆవిష్కరించారు. అవోపా ఆధ్వర్యంలో పేద ప్రజలకు సేవలు చేయాలని పలువురు తెలిపారు. కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి కృష్ణయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు సుదర్శన్, కందూరి సుధాకర్, సత్యనారాయణ, వెంకటరమణ, బంధం రాజు, శ్రీనివాసులు, నర్సింహ, నరేష్, సౌజన్య, వెంకటేష్, లక్ష్మి, కుమారస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అధికారులకు నివేదిక పంపాం

శంకర్‌నాయక్, హెచ్‌డబ్ల్యూఓ

(అంశం : వసతిగృహంలో కనీస వసతులు)



బల్మూర్: కొండనాగుల బీసీ వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరు కోసం నివేదిక ఇచ్చినట్లు హెచ్‌డబ్ల్యూఓ శంకర్‌నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: వసతి గృహంలో ఎన్ని గదులు ఉన్నాయి.?

జవాబు: 16 గదులు ఉన్నాయి. వీటిలో 4మాత్రమే బాగున్నాయి. మిగతావి సీకులు తేలి, పెచ్చులూడుతున్నాయి.

ప్రశ్న: హాస్టల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు.?

జవాబు: మొత్తం 128మంది విద్యార్థులు ఉన్నారు. వారికి సరిపడా గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కిటికీలు, తలుపులు కూడా సరిగా లేవు.

ప్రశ్న: మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లు ఉపయోగిస్తున్నారా.?

జవాబు: ఎనిమిదేళ్ల క్రితం కొత్తగా నిర్మించారు. నీటి సౌకర్యం లేకపోవడంతో ఉపయోగించడం లేదు.

ప్రశ్న: నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారా.? ఇందుకు నిధులు మంజూరయ్యే అవకాశం ఉందా.?

జవాబు: అచ్చంపేట ఎమ్మెల్యే, జిల్లా అధికారులకు నివేదించాను. ఈ ఏడాది నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది.

నీటి సమస్య తీర్చాలి



కొల్లాపూర్: కోడేరు మండలం సింగాయిపల్లిలో గత కొన్ని రోజులు తాగునీటి సమస్య నెలకొంది. ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల అవసరాలకు సరిపోయేలా నీటి సరఫరా చేపట్టాలని వారు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

నిర్మించారు.. వదిలేశారు

- అసంపూర్తిగా షాపింగ్‌మాల్ నిర్మాణం
- ఎనిమిదేళ్ల నుంచి పూర్తికాని పనులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు




నిలిచిపోయిన ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

కొల్లాపూర్: కొల్లాపూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఎనిమిదేళ్ల క్రితం నిర్మించతలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. సంవత్సరాలు గడుస్తున్నా.... పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని మర్చిపోవడంతో ఆ ప్రాంతం పిచ్చిమొక్కలతో నిండిపోయింది.

బీఆర్‌జీఎఫ్ నిధులతో....

పట్టణంలోని జగ్జీవన్‌రాం చౌరస్తాలో ఎంపీడీఓ కార్యాలయం ఉంది. పాత కార్యాలయ భవనం పక్కనే ప్రధాన రోడ్డుకు దగ్గరగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అప్పటి ఎంపీపీ నరేందర్‌రెడ్డి 2008లో శ్రీకారం చుట్టారు. రహదారి వెంట మొత్తం 8 వ్యాపార దుకాణాలు నిర్మించాలని భావించారు. అయితే నిధుల కొరతతో 5 దుకాణాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనుల కోసం అప్పటి కొల్లాపూర్ పట్టణ ఎంపీటీసీలు తమకు కేటాయించిన బీఆర్‌జీఎఫ్ నిధులు రూ. 6.35లక్షల నిధులను వెచ్చించారు. ఈ నిధులతో మూడు దుకాణాలు పూర్తిస్థాయిలో నిర్మించారు. వాటికి షట్టర్లు బిగించాల్సి ఉంది. మరో రెండు దుకాణాలు పిల్లర్స్ వేసి వదిలిపెట్టారు. మిగతా పనులు పూర్తిచేసేందుకు అదనపు నిధులు కావాలని మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఈక్రమంలోనే 2011లో ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ఆపనులు అక్కడే నిలిచిపోయాయి. నాటి నుంచి ఆ దుకాణాలను పట్టించుకునే వారే కరువయ్యారు. దుకాణ ప్రాంగణాల్లో పిచ్చిమొక్కలు మొలిచాయి. దుకాణాల ముందు ప్రహరీ ఉండడంతో అక్కడ దుకాణాలు ఉన్నాయనే విషయాన్ని స్థానికులు కూడా మర్చిపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుకాణాలను వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి..



వ్యాపార దుకాణాలు నిర్మాణాలు పూర్తిచేయాలి. దుకాణాల నిర్మాణాలు పూర్తిచేసి, వాటిని గతంలోనే కొందరు నిరుద్యోగులకు ఇవ్వాలని అప్పటి పాలకమండలి నిర్ణయించింది. ఆ ప్రకారం వారికి కిరాయికి ఇస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

తలారి హన్మంతు,
మాజీ వైస్‌ఎంపీపీ.కొల్లాపూర్

నిధుల కొరత ఉంది



జనరల్ ఫండ్స్, బీఆర్‌జీఎఫ్ నిధులతో గతంలో ఆ దుకాణాలు నిర్మించారు. ప్రస్తుతం మండల పరిషత్‌కు మంజూరవుతున్నా జనరల్ ఫండ్స్ తక్కువగా వస్తున్నాయి. ఆ నిధులు గ్రామాల్లో అభివృద్ధి పనులకే పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. అయితే దుకాణాల నిర్మాణ పనులు పూర్తిచేయాలని మాకు కూడా ఆలోచన ఉంది. దీనిపై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తాం.

నాసర్‌రెడ్డి, ఎంపీడీ కొల్లాపూర్

న్యూస్ బాక్స్

చెన్నపురావుపల్లిలో గ్రామ సభ



మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య

పెద్దకొత్తపల్లి: మండలంలోని చెన్నపురావుపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు. ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. గ్రామంలో మురుగునీరు వీధుల్లో పారకుండా ఇంకుడు గుంతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

పెద్దకొత్తపల్లి: జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దకొత్తపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత సంఘాల నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించి దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కృష్ణయ్య, రాముడు, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: జిల్లాలోని బోయపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారని, దుండగులను కఠినంగా శిక్షించాలని పెంట్లవెల్లి మాల మహానాడు అధ్యక్షుడు రాములు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవి, మోహన్, లాలయ్య, రాజు, రమణ, సుధాకర్, చిన్న లాలయ్య, కుమార్ పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి



మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ హజార్

పెద్దకొత్తపల్లి: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు వచ్చే మార్చి వరకు వందశాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని ఈఓపీఆర్డీ హజార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 పంచాయతీలలో ఇప్పటి వరకు 20 శాతం రూ. 5లక్షల ఇంటి పన్నులు మాత్రమే వసూలు చేశారని, మార్చి వరకు వంద శాతం పన్నులు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ శర్మ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కొల్లాపూర్: యాదవుల సంక్షేమం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి, దానికి రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలని వరిదేలలోని మురళీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు సాంబశివుడు యాదవ్ కోరారు. మంగళవారం పట్టణంలోని మాదస్వామి ఆలయలంలో యాదవసంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబశివుడుయాదవ్ మాట్లాడారు. జనాభా ప్రకారం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గొర్రెల కాపరులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కండక్టర్ రామయ్య, గోపాల రవి, బర్కలి బక్కన్న, పాండు, కృష్ణ, బాలరాజు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

తండాల్లో తాగునీటి సమస్య

కొల్లాపూర్‌రూరల్: మండల పరిధిలోని గేమ్యానాయక్ తండాలో నెలకొన్న మంచినీటి సమస్యను ప్రభుత్వం, అధికారులు వెంటనే తీర్చాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు శక్రునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వారం పది రోజుల నుంచి గేమ్యానాయక్ తండాలో మంచినీరు లేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇది వరకే మండల స్థాయి అధికారులకు విన్నవించినా ఫలితం లేదని, ఇప్పటికై నా అధికారులు గేమ్యానాయక్ తండాను సందర్శించి గిరిజనులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

లోకల్ వాయిస్

తండాల్లో వసతులు కల్పించాలి



గిరిజన తండాల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కొత్తగా గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేస్తున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో సంబంధం లేకుండా తండాల అభివృద్ధికోసం ముందస్తుగా అభివృద్ధి నిధులు కేటాయిస్తే బాగుంటుంది.

దశరథ్ నాయక్, ముక్కిడిగుండం

ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి



మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికై నా మాపై సానుకూలంగా స్పందించాలి.

ఈదన్న, మాదాసి,మాదారి కురువ సంఘం నాయకుడు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
బుధవారం | జనవరి | 3 | 2018

మన కొల్లాపూర్



వెండితెర



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: ఎంసీఏ
సత్యసాయి: 2 కంట్రీస్

9న జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

కొల్లాపూర్: కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు జాం మద్దిలేటి, బాదం శ్రీనివాస్, కేతూరి ఆంజనేయులు స్మారకార్థం ఈ నెల 9 నుంచి ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు స్వామి వివేకానంద సేవాసంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొల్లాపూర్‌లోని మినీస్టేడియంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ నం. 9959863259, 9652003442 సంప్రదించాలన్నారు.

ఆయన అందరికీ దేవుడు..



సమావేశంలో మాట్లాడుతున్న కుర్మయ్య

కొల్లాపూర్‌రూరల్: శ్రీకృష్ణుడిని ఏ కులానికీ పరిమితం చేయొద్దని, ఆయన అందరికీ దేవుడని మాదాసి కుర్వ జిల్లా నాయకుడు భీమిని కుర్మయ్య అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలియాదవ్ గొల్ల, కురుమలు ఒకే జాతికి చెందిన వారని పేర్కొనడం గర్హనీయమన్నారు. గొల్లలు, కుర్వలకు ఎలాంటి సంబంధాలు లేవన్నారు. మాదాసి కుర్వలను 1950లోనే ఎస్సీ జాబితాలో పొందుపర్చినా పాలకుల నిర్లక్ష్యం మూలంగా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. మాదాసి, మాదారి కుర్వలు బీరప్ప దేవుడిని కొలుస్తారని, శ్రీకృష్ణుడిని ఎప్పుడూ కొలవలేదన్నారు. ఇకనైనా తప్పుడు వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు. సమావేశంలో మాదాసి, మాదారి కుర్వ నాయకులు ధర్మయ్య, ఈదన్న, తదితరులు ఉన్నారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

కొల్లాపూర్‌రూరల్: తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారానికి రాష్ట్రంలోని అఖిలపక్ష నాయకులను సీఎం కేసీఆర్ స్వయంగా ఢిల్లీకి తీసుకెళ్లాలని మాదిగ యువసేన జిల్లా ఇన్‌చార్జి పుట్టపాగ రాము డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్నోసార్లు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పి మోసం చేస్తూ వస్తుందన్నారు. వర్గీకరణ సమస్యను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి విఫలమైనందు వల్లే భారతి మాదిగ అసువులు బాసిందన్నారు. ఈ నెల ఐదు వరకు పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతాయని, అంతలోపు తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లకుంటే పెద్ద ఎత్తున మంద కృష్ణ నాయకత్వంలో రాష్ట్రంలో నిరసన జ్వాలలు వెల్లివిరుస్తాయన్నారు. సమావేశంలో దండోరా యువసేన నాయకులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు సావిత్రీబాయి పూలే జయంతి

కొల్లాపూర్: సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నేడు పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్వహించనున్నట్లు ప్రజావికాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కలమంద శేఖర్ వెల్లడించారు. బహుజనులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వాల్మీకి గ్రామ కమిటీ ఎన్నిక

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట, ఎంగంపల్లి గ్రామాల్లో మంగళవారం వాల్మీకి గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. నియోజకవర్గ నాయకులు నాయుడు, సత్యం, కుపేల్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. వాల్మీకి గ్రామ అధ్యక్షుడిగా శేఖర్, గౌరవాధ్యక్షుడిగా మల్లయ్య, బాలకిష్టయ్య, ఉపాధ్యక్షుడిగా బాల్‌రాజు, గోపి, కృష్ణయ్య, ఎంగంపల్లిలోఅధ్యక్షుడిగా మద్దిలేటి,గౌరవ అధ్యక్షుడిగా శ్రీను, శ్రీరాములు, కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కేసీఆర్ కిట్ల పంపిణీ



కేసీఆర్ కిట్ అందజేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

పెంట్లవెల్లి: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారంలక్ష్మీ అనే మహిళకు డెలివరీ కాగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కేసీఆర్‌కిట్‌ను డాక్టర్ చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కేసీఆర్ కిట్‌లో సబ్బు, టవల్, దోమతెర, ఆట వస్తువులు, తదితర వాటితో కిట్ అమర్చబడి ఉంటుందని, గర్భిణులకు ఉపయోగ పడేలా ఈ కిట్ అందజేస్తున్నామన్నారు. నాలుగు విడతలుగా రూ.14వేలు వారి ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఏఎన్ఎం మంజుల, భాగ్యమ్మ, మూర్తి, జ్యోతి పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలి

పెంట్లవెల్లి: మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సీఐటీయూ జిల్లా నాయకులు ఈశ్వర్ ఆశావర్కర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 17న నిర్వహించే స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మెను విజయ వంతం చేయాలని కోరారు. స్కీం వర్కర్లు, ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. హక్కుల సాధన కోసం ఐక్య పోరాటం చేసేందుకు సిద్ధమవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో గౌరమ్మ, శివలీల, రాధ, రమణమ్మ, వరలక్ష్మి, సుగుణ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు ఈశ్వర్

నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

పెంట్లవెల్లి: మండలంలోని గోప్లాపూర్, జటప్రోల్, పెంట్లవెల్లి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నారు. గోప్లాపూర్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుని కేక్‌కట్ చేశారు. కార్యక్రమాల్లో సీతారాం, నర్సింహ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటికో మరుగుదొడ్డి



గ్రామ సభలో పాల్గొన్న స్థానికులు

వీపనగండ్ల: స్వచ్ఛగ్రామంగా తయారు చేసేందుకు ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఈఓఆర్డీ బద్రీనాథ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. చెత్తనుసేకరిం చేందుకు రిక్షాలను ఏర్పాటు చేశామని, ప్రజలు చెత్తను వేసి పరిశుభ్రతకు సహకరించాలన్నారు. వార్డు సభ్యులు నారాయణరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సూర్యనారాయణ, శివరాజు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సాయిబాబ, చిన్నరాముడు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలు కాపాడాలి

పాన్‌గల్: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీఓ ఆంజనేయులు అన్నారు. మంగళవారం చెట్టుచెట్టుకు నీరు కార్యక్రమంలో భాగంగా దావాజిపల్లి, మల్లాయిపల్లిలో పర్యటించి నాటిన మొక్కలకు నీరు పోశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో పాఠశాల ఆవరణలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించి వాటికి నీరు పోసి పెంచాలన్నారు. సర్పంచ్‌లు ఠాకూర్‌నాయక్, రమేష్‌బాబు, ఏపీఓ రాములు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



పాన్‌గల్: మొక్కకు నీరు పోస్తున్న ఎంపీడీఓ

నాణ్యమైన భోజనం అందించాలి



ప్రార్థనలో పాల్గొన్న ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయులు

పాన్‌గల్: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్నారం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లు, సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంను హెచ్ఎంలు ప్రతినిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాల హెచ్ఎం మాధవిలత పాల్గొన్నారు.

లోపించిన పారిశుద్ధ్యం



నారాయణపల్లిలో సీసీ రోడ్డుపై నిలిచిన మురుగు నీరు

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని నారాయణపల్లిలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో మురుగు నీటితో దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నారాయణపల్లి గ్రామంలో డ్రైనేజీ వేయకుండానే సీసీరోడ్డు నిర్మించారు. మురుగు నీరంతా సీసీ రోడ్డుపై నిల్వఉండి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సీసీ రోడ్డుకిరువైపులా మురుగు కాల్వలు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజీ ఉన్న ప్రాంతంలో కాల్వలునిండి మురుగు నీరువీధులపై పారుతోంది. అధికారులు స్పందించి మురుగు కాల్వలను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

వీపనగండ్ల: గ్రామాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు భాగస్వాములు కావాలని ప్రముఖ సంఘ సేవలకు వాలె మదన్‌మోహన్‌రావు అన్నారు. మంగళవారం తూంకుంటలో తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. నాయకులు రంగయ్య, సత్యనారాయణ, రాముడు, రాజేంద్రబాబు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మదన్‌మోహన్‌రావు

హలో సాక్షి..

కల్వకుర్తి : 9440779792,
కల్వకుర్తి రూరల్ : 9440981915 9032233947
ఊర్కొండ : 7036132223
వెల్దండ : 9963054732,
వంగూరు : 9705347073,
చారకొండ : 9666614959,

5



మన కల్వకుర్తి

సాక్షి

నాగర్‌కర్నూల్

బుధవారం | జనవరి | 3 | 2018

నిరుపయోగంగా మినీ వాటర్‌ట్యాంక్



కల్వకుర్తి టౌన్: పట్టణంలోని గాంధీనగర్‌లో మినీ వాటర్ ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ట్యాంకును వినియోగంలోకి తీసుకు రావాలని పలుమార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం ఉండడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

వెలుగు.. జిగేల్

- కల్వకుర్తి పట్టణానికి కోతలు లేని విద్యుత్
- ఐపీడీఎస్ పథకం ద్వారా నిరంతరం సరఫరా
- లోడ్ తగ్గించడానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు



పట్టణంలోని వీధి దీపం



విద్యుత్ శాఖ కార్యాలయం

కల్వకుర్తి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం గృహ సముదాయాలకు కోతలు లేని నిరంతర విద్యుత్ కొనసాగిస్తుంది. కల్వకుర్తి పట్టణంలో కనీసం మూడు నాలుగు సార్లు విద్యుత్ కోతలు తప్పటం లేదు. ఒక ఫీడర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫ్యూజ్ ఎగిరిపోతే అది ఎక్కడ పోయిందో తెలుసుకోవడానికి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతు చేస్తున్నారు. ఇకనుంచి ఈ సమస్య తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ సిస్టమ్ (ఐపీడీఎస్) పథకాన్ని కల్వకుర్తి పట్టణంలో కోట్ల రూపాయలతో చేపట్టింది.

ఐపీడీఎస్ పథకం తీరు ఇలా..

ఈ పథకంలో భాగంగా పట్టణంలో వాడే విద్యుత్ ఎంత.. ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి.. విద్యుత్ తీగల పరిస్థితి ఎలా ఉంది.. విద్యుత్ తీగల ద్వారా ఎంత విద్యుత్ అవసరం.., ఎంత దూరం ప్రవహిస్తుంది.. స్తంభాల పరిస్థితి ఎలా ఉంది.. ఇంకా స్తంభాలు ఏ మేరకు అవసరం తదితర అంశాలపై పూర్తి అధ్యయనం చేసి పనులు చేపడతారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కింద ఉన్న విద్యుత్ లోడ్‌ను విభజిస్తారు. దూరం ఉన్న వాటికి నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తారు.

25ట్రాన్స్‌ఫార్మర్లు..



ఐపీడీఎస్ పథకం కింద పట్టణంలో 25 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయి. ఆగిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను కోరాం. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు నగరపంచాయతీ పాలకులు, అధికారులు స్థలం చూయిస్తే నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తాం. ఈ పథకం పూర్తయితే విద్యుత్ కోతలు ఉండవు.

– అమర్‌సింగ్, ఏఈ, విద్యుత్ శాఖ, కల్వకుర్తి

కొన్ని వార్డుల్లో పనులు

ప్రస్తుతం కల్వకుర్తి పట్టణంలోని కొన్ని వార్డుల్లో ఈ పథకం కింద పనులు చేపట్టారు. మరికొన్ని వార్డులో లైన్ క్లియర్ సరిగా ఇవ్వలేదు. ఈ పనులు పూర్తయితే ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే అవకాశం ఉంది. పట్టణంలోని విద్యుత్ లోడును తగ్గించడానికి నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి. అయితే నగర పంచాయతీ వారు స్థలం చూయించకపోవడంతో అది కాస్తా వాయిదా పడింది.

న్యూస్ బాక్స్

టీఆర్‌ఎస్‌లో మైనార్టీ నాయకుల చేరిక



టీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

కల్వకుర్తి రూరల్: మండలంలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు, తర్నికల్‌కు చెందిన బీజేపీ నాయకుడు మంగళవారం టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, సర్పంచులు దామోదర్‌గౌడ్, రాకేశ్‌శర్మ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకన్నారు. వీరికి టీఆర్‌ఎస్ కండువాలు వేసి పార్టీలోకి అనుమతించారు. కుర్మిద్దకు చెందిన ఖరీమ ఖదీర్, హకీమ్, ఉస్మాన్, బీజేపీ తర్నికల్ నాయకుడు కరుణాకర్ టీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, నాయకులు మిర్యాల దామోదర్‌రెడ్డి, తర్నికల్ శ్రీను, సాబేర్, టీఆర్‌ఎస్‌వీ ఇన్‌చార్జ్ పడకంటి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న శ్రీశైలం, తదితరులు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్టేట్ టీచర్స్ యూనియన్ 2018 క్యాలెండర్, డైరీని నగర పంచాయతీ చైర్మన్ శ్రీశైలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా క్యాలెండర్‌ను రూపొందించారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బాసూనాయక్, సంఘం నాయకులు వెంకటేశం, భార్గవి, శివకుమారి, అనురాధ, వంశీకృష్ణ, శ్రీను, చెన్నకేశవులు, భాగ్యలక్ష్మి లైబ్రేరియన్ దాచేపల్లి బుచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో పూలే, అంబేద్కర్ జాతర



మాట్లాడుతున్న నాయకులు

కల్వకుర్తి రూరల్: హైదరాబాద్‌లో ఈనెల 29న పూలే, అంబేద్కర్ జాతర నిర్వహిస్తున్నామని జాతర స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరస్వామి తెలిపారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. జాతరకు సంబంధించిన రథయాత్ర బుధవారం కల్వకుర్తికి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈ రథయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. దళిత మేధావులు, అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, విద్యార్థులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో నాయకులు శంకర్, మబ్బు సాయన్న మాదిగ, విష్ణు మాదిగ, గోపాల్, కృష్ణమాదిగ, శివ, శ్రీనివాసులు, చిన్న, జంగయ్య, నాగసాయిలు, రమేశ్, శర్ఫోద్దిన్, కోటయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న విద్యార్థులు



ఆర్థిక సాయం అందజేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్

కల్వకుర్తి రూరల్: సమాజంలోని అంధులకు చేయూతనందించేందుకు సోచ్ అనే స్వచ్ఛంద సంస్థ పలు కార్యక్రమాలు చేపడుతుంది. ఆ కార్యక్రమాలకు ప్రజలు, ఇతర దాతల సహకారం తీసకుంటుంది. మంగళవారం పట్టణంలోని వికాస్ టెక్నో స్కూల్‌కు సంస్థ ప్రతినిధులు విచ్చేసి తమ సంస్థ ద్వారా అంధులకు చేస్తున్న సహాయ సహకారాలను విద్యార్థులకు వివరించారు. స్పందించిన విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థి దశలోనే స్పందించి సాయం చేసి విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఉపాధ్యాయులు రాఘవాచారి, జాపర్, రాము, విష్ణు, మంజుల, శైలజ, విష్ణు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఆర్‌సీ సెంటర్ ఏర్పాటు చేయాలి



కల్వకుర్తి టౌన్: విద్యుత్ బకాయిలు చెల్లించడానికి హైదరాబాద్ చౌరస్తాలో ఆర్‌సీ సెంటర్ ఏర్పాటు చేయాలి.బకాయిలు చెల్లించడానికి బస్టాండ్‌కు, విద్యుత్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. –మురళీ, కల్వకుర్తి

చర్యలు తీసుకోవాలి



కల్వకుర్తి టౌన్: పాలమూరు చౌరస్తా –హైదరాబాద్ రోడ్డులో రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినా కనిపించడం లేదు. రాత్రి సమయంలో కనిపించక పోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. – చందు, కల్వకుర్తి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



కల్వకుర్తిలో..
పార్థసారధి : ఆక్సిజన్
అశోక : ఇంద్రసేన
నేషనల్ : జవాన్

న్యాయం చేయాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా
- భూ నిర్వాసితులకు న్యాయమైన ధర చెల్లించాలి
- రైతుల ఆందోళన కాంగ్రెస్ నాయకుల మద్దతు



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న భూ నిర్వాసితులు

వెల్దండ: భూనిర్వాసితులకు న్యాయం చేయాలని రైతులు ఆందోళన చేపట్టారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యా యమైన ధర చెల్లించాలని ఎర్రవల్లి, గోకారం రైతులు 200మంది మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. భూనిర్వాసితుల ఆందోళ నకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భూనిర్వాహిత రైతులకు ప్రభుత్వం న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్న రైతులు ప్రభుత్వం అక్రమంగా భూములు లాక్కోవడం ఎంత వరకు న్యాయమన్నారు. ఎర్రవల్లి గ్రామాన్ని ఎలా ఖాళీ చేయిస్తారని ఆయన ప్రశ్నించారు. కల్వకుర్తి ప్రాంత రైతులపై కేసీఆర్ వివక్ష చూపి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం భూ నిర్వహితులకు న్యాయమైన ధర చెల్లిం చడం లేదన్నారు. అనంతరం తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతీలాల్, ప్రజాప్రతినిధులు, నాయకులు పర్వత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, లక్ష్మమ్మ, గోజి, భాస్కరాచారి, భాస్కర్‌రెడ్డి, ఎర్రవల్లి శ్రీనివాసులు, లింగాచారి, రవి, కొండల్, పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, రెడ్యానాయక్, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్



కల్వకుర్తి రూరల్: లింగాయత్ సమన్వయ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కల్వకుర్తి పట్టణానికి చెందిన మల్లికార్జున్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం హైదారబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లికార్జున్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడంపై సంతోషం వ్యక్తం చేశారు. లింగాయత్‌ల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.

వివాహిత అదృశ్యం



కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గజ్జ కవిత (24) కనిపించడం లేదని ఎస్ఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. గతనెల 31న బజారుకు వెళ్లిన కవిత ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. ఆమె భర్త శేఖర్ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి


విద్యార్థులకు ప్యాడ్లు అందజేస్తున్న హెచ్‌ఎం

వెల్దండ: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని హెచ్‌ఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం రాచూర్ ఉన్నత పాఠశాలలో రాజమౌళి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌హెం మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, ఆనంద్, రవీందర్, లక్ష్మణ్, రాజలక్ష్మీ, రుక్యిబేగం తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సర్వే కోసం కమిటీలు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సింహారెడ్డి

కల్వకుర్తి: సామాజిక సర్వే కోసం గ్రామ, మండల కమిటీలను ఎన్నుకుంటామని టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జనవరి 2నుంచి 10వరకు గ్రామ, మండల కమిటీలను ఎన్నుకుంటామని తెలిపారు. 11, 12 తేదీల్లో ఆయా గ్రామాలు, మండలాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. 16నుంచి 20వరకు అన్ని మండల కార్యాలయాల ఎదుట రిలే దీక్షలు నిర్వహించాలన్నారు. 22న కలెక్టరేట్‌ల ఎదుట ధర్నా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 26న రాజ్యాంగ ప్రతిజ్ఞ అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సభ్యులు పర్వతాలు, ఆంజనేయులు, లక్ష్మణ్, బాల్‌రెడ్డి, కిశోర్, లక్‌పతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సద్వినియోగం చేసుకోవాలి

సుర్మిలావతి, సీడీపీఓ, కల్వకుర్తి

(అంశం : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ)



కల్వకుర్తి టౌన్: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నామని వీటిని బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి సీడీపీఓ సుర్మిలావతి తెలిపారు. మంగళవారం ఆమె సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: సీడీపీఓ పరిధిలో ఎన్ని అంగన్‌వాడీలు ఉన్నాయి.?

జవాబు: మొత్తం ఐదు క్లస్టర్లు, 268 కేంద్రాలు ఉన్నాయి.

ప్రశ్న: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏయే పదార్థాలు ఇస్తారు.?

జవాబు: పిల్లలకు పాలు, బాలామృతం, మురుకులు, గర్భిణులకు మధ్యాహ్నభోజనం అందిస్తాం.

ప్రశ్న: పదార్థాలను ఎంత పరిమాణంలో అందిస్తారు.?

జవాబు: పిల్లలకు బాలామృతం నెలకు 2.5కిలోలు, మురుకులు 50గ్రాములు, గర్భిణిలకు 200గ్రాముల అన్నం ఇస్తాం.

ప్రశ్న: మధ్యాహ్న భోజనం అన్ని కేంద్రాల్లో నడుస్తుందా.?

జవాబు: సీడీపీఓ పరిధిలో 150 కేంద్రాల్లో చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మిగిలిన 118 కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు మధ్యాహ్న భోజనం పెడుతున్నారు.

ప్రశ్న: ఏమైనా సిబ్బంది కొరత ఉందా.?

జవాబు: 9 అంగన్‌వాడీ కేంద్రాల్లో, 22 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి


బోరు మోటర్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్

కల్వకుర్తి టౌన్: పట్టణంలో అన్ని వార్డుల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని నగర పంచాయతీ చైర్మన్ రాచోటి శ్రీశైలం అన్నారు. మంగళవారం సిలార్‌పల్లి రోడ్డులోని ఈదుల చెరువు వద్ద నూతన బోరు మోటారును ఆయన ప్రారంభించారు. ఈ బోరు ద్వారా నీటి సంపులకు ట్యాంకర్లతో సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్, నగరపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి తదితరులు

ఊర్కొండ: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి పాఠశాలలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి డీఎస్పీ ఎల్‌సీ నాయక్, జెడ్పీటీసీ హైమావతిబాల్‌రెడ్డి, ఎంపీపీ దీపగోపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిరినాయక్, తహసీల్దార్ రాంరెడ్డి, ఎస్ఐ బాలకృష్ణ, ఊర్కొండ సర్పంచ్ శ్రీనివాసులు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు శ్రావణ్‌కుమార్, జోసెఫ్, కిషన్‌రెడ్డి, మాధవి, ప్రవీణ్‌కుమార్, సరళాబాయి, శ్రీదేవి, ప్రకాశ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులను ఆదుకోవాలి


రైతులతో సమావేశమైన మల్లేష్

వంగూరు: డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా నిర్మిస్తున్న కాల్వ, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లతో భూములను కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్లేష్ అన్నారు. సోమవారం మండలంలోని ఉల్పర గ్రామంలో భూనిర్వాసితులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకం కాదన్నారు. మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు కొండల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భీమయ్య తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి


బీజేపీలో చేరిన నాయకులతో ఆచారి

వెల్దండ: పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి పేర్కొన్నారు. మంగళవారం రాఘాయపల్లిలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పథకాలను తప పథకాలుగా ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం 50మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆచారి ఆధ్వర్యంలో బీజేపీలో చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, తిర్మల్‌రెడ్డి, శ్రీనివాసులు, పరమేశ్వర్‌గౌడ్, మల్లేష్, బాలయ్య పాల్గొన్నారు.

బుధవారం । జనవరి । 3 । 2018 సాక్షి

'మా ఊరు'



- తపస్సు చేసే వారితో అప్పట్లో కిటకిట!
- శైవక్షేత్రాలు, సహజమైన జలపాతాలకు నెలవు
- భారీ ఏకశిలా స్తంభం ప్రత్యేక ఆకర్షణ
- ప్రతాపరుద్రుడి కాలం నాటి కోట బురుజు
- మన్ననూర్‌లో ప్రత్యేకతలెన్నో..

మునులు మెచ్చిన ఊరు

మన్ననూర్‌(అచ్చంపేట): మునులు(స్వాములు, సన్యాసులు, ఋషులు)తపస్సు చేసుకునేందుకు అనుకూలంగా ఉండడంతో పలువురు ఈ ఊరికే వచ్చే వారట. దీంతో అలా వచ్చే వారి సంఖ్య పెరగగా మునుల ఊరుగా పేరు పడింది. ఆ తర్వాత కాలంలో రూపాంతరం చెందుతూ జనసంచారం పెరిగిన, నివాస గృహాలు నిర్మించడంతో మన్ననూర్‌గా వ్యాప్తి చెందుతుంది. ఇలా మారు పేరుగా మారిన మన్ననూర్‌ చరిత్ర, ఇక్కడి ప్రత్యేకతలపై ప్రత్యేక కథనం.



ఆలయం పక్కనే కోట బురుజు

జన సంచారమే లేదు..

19వ శతాబ్దంలో నిజాం ప్రభువులకు ముందు ఈ ప్రాంతం జన సంచారానికి ఆమోదయోగ్యంగా ఉండేది కాదు. శ్రీశైలం పుణ్యక్షేత్రంకు ఉత్తర దిక్కుగా పిలువబడే ఉమామహేశ్వరం కొండలతో పాటు అనేక శివలింగాలకు ఈ ప్రాంతం నిలయం. గ్రామ పరిసర ప్రాంతాల్లో లొద్దిమల్లయ్య, సలేశ్వరం, మల్లెల తీర్థం, బౌరాపూర్‌ చెరువు, అక్కమ్మ బిలం వంటి శైవ క్షేత్రాలతో పాటు సహజ సిద్ధ జలపాతాలు అనేకం ఇక్కడ కలిగిఉన్నాయి. వీటిని అనుసరిస్తూ పరిసర ప్రాంతాల్లో మునులు ఏళ్ల తరబడి తపస్సు చేసుకునేందుకు ఇష్టపడేవారని చరిత్ర చెబుతుంది. గ్రామంలోని మల్లయ్య గుట్ట కింది భాగంలోని కన్నీరయ్య ఆలయం నుంచి శ్రీశైలం పుణ్య క్షేత్రం వరకు అప్పట్లో సొరంగ మార్గం ఉండే దని, అదేవిధంగా ఆలయం ఎదుట పెద్ద కోనేరు ఆవక్కనే పెద్దపెద్ద కోట బురుజులు ఉండేవి. కాలక్రమేణ అవి శిథిలమయ్యాయి. అందుకు సంబంధించిన ఆనవాళ్లు చూడాలనుకునే ప్రకృతి ప్రియులకు నేటికీ ఇక్కడ దర్శనమిస్తాయి.

22అడుగుల ఏకశిలా స్తంభం

కాకతీయుల కాలంలో గ్రామంలో నిర్మించిన వేణుగోపాలస్వామి ఆలయం ఎదుట 22అడుగుల ఏకశిలా స్తంభం ఉంది. ఈ స్తంభం భూమిలో పాతబడి ఉండటం కాకుండా పూర్తిగా నేలపైనే ఉందని, అప్పట్లో స్తంభం కింది నుంచి దారం ఇటు నుంచి అటు తీసే విధంగా ఉండేదని అంటుంటారు. ఈ స్తంభం పై భాగంలో ఒకానొక పుణ్య స్త్రీ మూర్తి(ప్రతిమ) కాలు మీద కాలు వేసుకుని తన చంటి పిల్లవాడికి పాలు పడుతూ ఉంటే చేతితో పైకి లేపిందని ప్రతీతి. చరిత్ర కలిగిన ఆలయం ప్రస్తుతం ఆద రణకు నోచుకోవడం లేదు.

స్వచ్ఛందంగా అభివృద్ధి

గతేడాది ఆలయ కమిటీ అధ్యక్షుడు మంగళగిరి శంకర్‌జీ సమక్షంలో స్వచ్ఛందంగా అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామంలో ప్రాముఖ్యం కలిగిన జూలూరు వంశీయులు ఆలయం లోపలి భాగంలో సుమారు రూ.3.50లక్షలు వెచ్చించి బేతంచెర్ల బండలు వేయించడంతో పాటు భక్తుల సౌకర్యార్థం తాగునీటి ట్యాంకును నిర్మించారు.

ప్రతాపరుద్రుడి కోట

నల్లమల ముఖద్వారంగా ప్రతాపరుద్రుని కోట దిగువ భాగంలో విశాలమైన ముఖద్వారం ఉంటుంది. అక్కడి నుంచి రాతి గోడతో నిర్మించిన దారి రాయలగండి వరకు సుమారు 20కిలో మీటర్ల మేరకు ఉంటుంది. కోటలో అనేక కట్టడాలు ఉండేవి గుప్తనిధుల పేరుతో తవ్వకాలు చేయడంతో ప్రస్తుతం అవి పూర్తిగా అంత రించి పోయా యి. కోట కింది భాగంలోని కోనే రులో ఇప్పటికీ వేసవిలో కూడా సంవృద్ధిగా నీరు ఉంటుంది.



ప్రతాపరుద్రుడి కోట ముఖద్వారం



శిక్షణ ఆవశ్యకతను కలెక్టర్‌కు వివరిస్తున్న ఫ్యాకల్టీ కుసుమమాధురి (ఫైల్‌)

- నడుం బిగించిన మహిళలు
- నార్వే దేశ సహకారంతో ప్రత్యేక ప్రాజెక్ట్‌
- మహిళా సుస్థిర సాధికారత లక్ష్యంగా గ్రామంలో శిక్షణ
- ప్రతి ఆదివారం 'స్వచ్ఛ కార్యక్రమం'

మోడల్‌గా మాచారం

జడ్చర్ల టౌన్‌: జడ్చర్ల మండలం మాచారం గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు యునైటెడ్‌ నేషన్స్‌(ఐక్యరాజ్య సమితి) నార్వే సహకారంతో రాష్ట్ర పంచాయతీరాజ్‌ గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్రాజెక్ట్‌ నిర్వహిస్తుంది. ముఖ్యంగా మహిళా సుస్థిర సాధికారత లక్ష్యంగా ప్రాజెక్ట్‌ కొనసాగుతుంది. అందులో భాగంగానే మాచారంలో మహిళలకు మూడురోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే ప్రాజెక్ట్‌లో భాగంగా ఐదేళ్లలో గ్రామస్తుల బృందం మల్లాపూర్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధ్యయనం చేశారు. తెలంగాణ జిల్లాల్లో ప్రాజెక్ట్‌ కోసం రెండు గ్రామాలను ఎంపిక చేశారు. ఆదిలాబాద్‌ జిల్లాలో ఒక గ్రామం కాగా మహబూబ్‌నగర్‌ జిల్లాలో మాచారం గ్రామాన్ని ఎంపిక చేశారు. రెండు గ్రామాల్లో విడతల వారీగా యువతీ యువకులు, మహిళలు, గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆదిలాబాద్‌ జిల్లాలో ఇప్పటికీ కార్యక్రమాలు ప్రారంభం కాలేదు. అయితే మాచారంలో గతేడాది ఆగస్టు నుంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మొదటి విడతగా గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ పూర్తికాగా గత వారం మహిళలకు నాయకత్వ లక్షణాలు, బాధ్యతలపై మూడు రోజుల శిక్షణ ఇచ్చారు. మరో 9శిక్షణలు ఇవ్వాల్సి ఉంది. మార్చి నెలాఖరు నాటికి అన్ని కమిటీలకు శిక్షణ పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించారు.



మాచారంలో మహిళలకు శిక్షణ ఇస్తున్న ఎన్‌ఐఆర్‌డీ తదితరులు

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రామజ్యోతి కమిటీలకు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో జెండర్‌ మెయిన్‌ స్ట్రీమింగ్‌ శిక్షణలు ఇస్తున్నారు. సమాజంలో ఉన్న స్త్రీ పురుషుల సమానత్వంపై వివరించటంతోపాటు బాధ్యతలు, విధులు, హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. గ్రామజ్యోతిలో తాగునీరు పారిశుద్ధ్య కార్యాచరణ కమిటీ, ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యాకార్యాచరణ కమిటీ, సామాజిక భద్రత, దారిద్ర్య నిర్మూలన, సహజ వనరుల యాజమాన్య, వ్యవసాయ కార్యాచరణ కమిటీ, మౌలిక వసతుల కార్యాచరణ కమిటీలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరగటానికి కేంద్ర బిందువయిన పంచాయతీ పాలకవర్గాలకు ప్రజలను భాగస్వామ్యం చేసే విధంగా చేస్తున్నారు.

మహిళా సాధికారిత కోసం

గ్రామాభివృద్ధిలో మహిళల పాత్రను వివరించటం, మహిళా సభ నిర్వహించి మహిళల పరిస్థితులపై చర్చించటం, శిశు పథకాలు, కౌమార బాలబాలికల పథకాలు, ఇతర సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అన్ని రంగాల్లోనూ పురుషులను సమానంగా ఆర్థిక ఎదుగుదల కోసం అవగాహన కల్పిస్తున్నారు. ప్రాజెక్ట్‌లో భాగంగా ఆసక్తి గల యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పనకు సహకారం అందించనున్నారు.

100శాతం స్వచ్ఛత వైపు..

గ్రామంలో 100శాతం స్వచ్ఛత సాధించేందుకు మహిళలు నడుం బిగించారు. ఇప్పటికే ఓడీఎఫ్‌ గ్రామంగా ప్రకటించినందున సర్పంచ్‌, మహిళా సంఘం సభ్యులు తెలివైన విధానాలను ముందుకు తెచ్చారు. ఇంటింటికీ వెళ్లి వారిని కలుసుకుని అడుగుతున్నారు. నిర్మించిన ఐఎస్‌ఎల్‌ వినియోగించాలని నచ్చ చెబుతున్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారు. గతనెల 24న గ్రామ మహిళలు ప్రధాన వీధుల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గత వారం మహిళలకు ఇచ్చిన శిక్షణ ముగింపు సమావేశానికి హాజరైన కలెక్టర్‌ రొనాల్డ్‌రోస్‌ గ్రామ మహిళలను ప్రశంసించారు.

నెదర్లాండ్‌లో ప్రస్తావన

యునైటెడ్‌ నేషన్స్‌ ఆధ్వర్యంలో ఇటీవల నెదర్లాండ్‌లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో మాచారం గ్రామ ప్రస్తావన తీసుకొచ్చినట్లు ప్రాజెక్ట్‌ ఫ్యాకల్టీ కుసుమ మాధురి వెల్లడించారు. మోడల్‌ గ్రామంలో తీర్చి దిద్దేందుకు గ్రామాన్ని ఎంపిక చేసి సత్ఫలితాలు సాధిస్తున్నామని ఆ శిబిరంలో చెప్పటంతో ప్రపంచ వ్యాప్తంగా మాచారం గ్రామానికి పేరు లభించింది.

శిక్షణ, అభివృద్ధే లక్ష్యం



మాచారం గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు యునైటెడ్‌ నేషన్స్‌ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేశాం. రాష్ట్రంలో ఆదిలాబాద్‌, మహబూబ్‌నగర్‌ జిల్లాలోని రెండు గ్రామాల్లో ప్రాజెక్ట్‌ కొనసాగిస్తున్నాం. మహిళా సుస్థిర సాధికారిత, గ్రామజ్యోతి కమిటీలకు తగిన శిక్షణ ఇచ్చి అభివృద్ధి పథంలో పయనించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– రాజేశం, ప్రాజెక్ట్‌ ఎస్‌ఆ ర్‌డీ, హైదరాబాద్‌


ఎన్నో విషయాలు తెలుసుకున్నాం



ప్రాజెక్ట్‌లో ఇస్తున్న శిక్షణ ద్వారా మా బాధ్యతలు తెలియవచ్చాయి. మల్కాపూర్‌ గ్రామం సందర్శించిన తర్వాత మా గ్రామాన్ని స్వచ్ఛ, హరితహారం 100శాతం పూర్తిచేసేందుకు మహిళలందరం బాధ్యతగా స్వీకరించాము. అన్ని రంగాల్లోనూ మావంతు పాత్ర పోషించేందుకు అవగాహన కలిగింది.

– శ్రీదేవి, గ్రామ సంఘం అధ్యక్షురాలు

సమష్టి బాధ్యతతోనే..



గ్రామజ్యోతి కమిటీలకు ప్రాజెక్ట్‌లో ఇస్తున్న శిక్షణ ద్వారా మాకు పనిభారం తగ్గుతుంది. అందరిని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు చేయటం వల్ల సమష్టి బాధ్యతతో గ్రామం త్వరితగతిన అభివృద్ధి చెందుతుంది. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు అందరి బాధ్యతలు తెలుసుకునే అవకాశం ప్రాజెక్ట్‌ ద్వారా లభించింది.

– ఇందిర, కార్యదర్శి, మాచారం



బహిరంగ మలమూత్ర విసర్జన అద్దుకుంటున్న మహిళలు (ఫైల్‌)

సద్వినియోగం చేసుకుంటాం



అన్‌ ఉమెన్‌ ప్రాజెక్ట్‌కు మా గ్రామం ఎంపికవటం అదృష్టంగా భావిస్తున్నాం. ప్రాజెక్ట్‌ను అన్ని విధాలుగా సద్విని యోగం చేసుకుని గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం. పదవీకాలం ముగిసినా భవిష్యత్‌లో మేం గ్రామాన్ని అభివృద్ధి పర్చేందుకు మా వంతు భాగస్వామ్యం అందిస్తాం.

– అనురాధ, సర్పంచ్‌, మాచారం

కార్డు పోయిందా.. కంగారొద్దు!

ప్రతి అవసరానికి ఓ కార్డు

- ఏటీఎం, పేటీఎం, క్రెడిట్‌, గ్రీన్‌, పాన్‌, రేషన్‌, పాస్‌పోర్ట్‌, ఆధార్‌కార్డ్‌
- ఏ కార్డు పోయినా తిరిగి పొందడం చాలా సులభం
- తక్కువ సమయం.. రుసుముతో మళ్లీ లభ్యం
- ఇవీ.. ప్రయో'జన' సమాచారం

పెద్దేముల్‌(కొత్తకోట): ప్రపంచం సాంకేతికం, అభివృద్ధి వైపు పరుగెడుతోంది. ఆ క్రమంలోనే ప్రతి వ్యక్తికీ అవసరాలు పెరుగుతున్నాయి. మెరుగైన సేవలు, అర్హమాల నివారణ లక్ష్యంగా ప్రభుత్వాలు, పలు సంస్థలు వెసులుబాటుకోసం కార్డులు జారీ చేస్తున్నారు. వ్యక్తి వివరాలు, చిరునామా ఇతర అంశాలతోపాటు బార్‌ కోడ్‌తో రూపొందించిన పలు కార్డులు అందరి జీవన గమనంలో భాగస్వామ్యం అవుతున్నాయి. అయితే అనుకోకుండా పర్స్‌ పోయినప్పుడు, దొంగిలించిన పుడు, జిరాక్స్‌ తీసుకునే సంద ర్భంలో మరిచిపోయినప్పుడు, ఇతర కారణాలతో కార్డులు దూరమైనప్పుడు అందరి లోనూ ఆందోళన ఉంటుంది. కానీ కంగారు పడాల్సిన అవసరం లేదు. పాత కార్డు పోయిన కొంత సమయం, తక్కువ ఖర్చుతో వాటిని తిరిగి పొందవచ్చు. అవసరమైన కార్డులకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి.. వాటి ఉపయోగం.. అవి పోగొట్టుకుంటే ఎలా పొందాలనే వివరాలను తెలుసుకుందాం..

రేషన్‌కార్డ్‌



నూతన రేషన్‌కార్డు కోసం కుటుంబ సభ్యుల ఫొటోతో పాటు ఆధార్‌కార్డ్‌ జిరాక్స్‌ కాపీలతో పాటు దరఖాస్తు ఫారాన్ని జతపరిచి స్థానిక తహసీల్దార్‌ కార్యాలయంలో అందజేయాలి. వారు వివరాలను ఆన్‌లైన్‌ నమోదు చేసి ప్రభుత్వం కార్డులు జారీ సమయంలో అర్హులకు పంపిణీ చేస్తారు.

కార్డుపోతే..

డూప్లికేట్‌ రేషన్‌కార్డు పొందడం కోసం నంబర్‌తో స్థానిక తహసీల్దార్‌ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. తహసీల్దార్‌ గ్రామ రెవెన్యూ అధికారిని విచారణ నిమిత్తం ఆదేశిస్తారు. ఆయన ఇచ్చే నివేదిక ఆధారంగా తహసీల్దార్‌ డూప్లికేట్‌ రేషన్‌కార్డు జారీకి ఆదేశాలు ఇస్తారు.

పాన్‌కార్డ్‌



నామకు కార్డు పోస్టు ద్వారా చేరుతోంది.

డూప్లికేట్‌ కార్డు కావాలంటే

ఈ కార్డు పోతే సంబంధిత ఏజెంట్‌ దగ్గర కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు పాన్‌కార్డు జిరాక్స్‌, రెండు కలర్‌ ఫొటోలు, రెసిడెన్సీ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. కొత్త కార్డు కోసం రూ.90 చెల్లిస్తే సరిపోతుంది. దాదాపు 3 వారాల్లో సూచించిన చిరునామాకు చేరుతోంది. మరిన్ని వివరాలకు www.nrdipan.com లాగిన్‌ అవ్వాలి.

కొత్తకార్డుకు దరఖాస్తు విధానం

పాన్‌కార్డు కావాలంటే ముందుగా రెండు కలర్‌ ఫొటోలతో ఆదాయ పన్ను విభాగపు కార్యాలయంలో దరఖాస్తుతో పాటు ఓటరు, ఆధార్‌ జిరాక్స్‌ కాపీలను జతపరిచి అందజేయాలి. అధికారులు నిర్ణయించిన చలానా కట్టాలి. దాదాపు 30 రోజుల గడువులోగా దరఖాస్తులో పేర్కొన్న చిరు

పాస్‌ పోర్ట్‌ దరఖాస్తు విధానం

ముందుగా దరఖాస్తుదారుడికి సంబంధించిన రెండు ఫొటోలు, 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్‌ కార్డు వివరాలు, బ్యాంక్‌ స్టేట్‌మెంట్‌ ఆధారంగా ఆన్‌లైన్‌లో లీలీలీ. pస్సటటజొట్ట.భొరుు అనే వెబ్‌సైట్‌ ఆధారంగా వివరాలను నమోదు చేసుకోవాలి. తెలంగాణలో ఉన్న ఆయా కార్యాలయాల వారీగా మనకు అవసరమైన చోట దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలను విచారణ నిమిత్తం ఆ జిల్లా ఎస్పీ కార్యాలయానికి పంపుతారు. అక్కడ నుంచి స్పెషల్‌ బ్రాంచ్‌ పోలీసులు దరఖాస్తుదారుడి వివరాలతో ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విచారణ చేసి ఎస్పీకి నివేదిక అందజేస్తారు. వారు అక్కడి నుంచి పాస్‌పోర్ట్‌ అధికారికే పూర్తి స్థాయిలో నివేదిక పంపుతారు. దరఖాస్తులో పేర్కొన్న చిరునామాకు పోస్టు ద్వారా చేరుకుంటుంది.



డూప్లికేట్‌ పొందడం ఇలా..

పాస్‌పోర్టు పోతే ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. వారు విచారణ చేసి లభించకపోతే నాన్‌ట్రేస్‌ ధ్రువపత్రం జారీ చేస్తారు. అనంతరం పాస్‌పోర్ట్‌ అధికారి పేరిట ఆన్‌లైన్‌ ద్వారా దాదాపు రూ. 1500 చెల్లించాలి. ఈ రెండింటి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి. ఆ శాఖ ప్రాంతీయ అధికారి విచారణ చేసి డూప్లికేట్‌ పాస్‌పోర్ట్‌ జారీ చేస్తారు. ఇందుకు మూడు నెలల సమయం పట్టవచ్చు. తాత్కాల్‌ పాస్‌పోర్ట్‌ కోసం నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించాలి.

ఏటీఎం కార్డ్‌




ప్రస్తుతం బ్యాంక్‌ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికీ ఏటీఎం కార్డ్‌ ఎంతో అవసరం. ఇందుకోసం సంబంధిత బ్యాంక్‌లో బ్యాంక్‌ ఖాతా నమోదు సమయంలోనే తెలియజేసిన వివరాలతో సంబంధించిన బ్రాంచ్‌ మేనేజర్‌కు దరఖాస్తు చేసుకుంటే వారు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. దాదాపు 10 రోజుల గడువులోగా దరఖాస్తులో పేర్కొన్న చిరునామాకు పోస్టు ద్వారా వస్తుంది. ఒకవేళ పాత ఖాతాలకు కార్డులు లేకపోయినా మరో దరఖాస్తు ఇచ్చి కార్డు పొందవచ్చు.

తిరిగి పొందడం ఇలా..

కార్డు పోగొట్టుకున్న వారు వెంటనే బ్యాంక్‌ వినియోగదారుల సేవా కేంద్రంలో ఫిర్యాదు చేయాలి. వారు అడిగిన పూర్తి సమాచారం అందించి కార్డును బ్లాక్‌ చేయించాలి. ఆ తరువాత వారిచ్చే ఫిర్యాదు నెంబర్‌ను సంబంధిత బ్యాంక్‌ మేనేజర్‌కు తెలియజేయాలి. ఈ విషయాన్ని నిర్ధారించిన తరువాత కొత్త కార్డును జారీ చేస్తారు.

డ్రైవింగ్‌ లైసెన్స్‌




కొత్తగా డ్రైవింగ్‌ లైసెన్స్‌ పొందే దుకు టీఎస్‌ ఆన్‌లైన్‌ కేంద్రాల్లో ప్రభుత్వం కేటాయించిన రుసుంతో పాటు ఆధార్‌కార్డు, 10వ తరగతి మార్కుల జాబితా, ట్రాన్స్‌ఫర్‌ సర్టిఫికెట్‌ జిరాక్స్‌, రెండు కలర్‌ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలి. స్థానిక ఆర్టీఏ కార్యాలయంలో నిర్వహించే టెస్ట్‌లో ఉత్తీర్ణత పొందితే ఎల్‌ఎల్‌ఆర్‌ జారీ చేస్తారు. అనంతరం టెస్ట్‌ డ్రైవింగ్‌లో పాస్తైతే దాదాపు 15 రోజుల గడువులోగా లైసెన్స్‌ చేతికి అందుతుంది.

లైసెన్స్‌పోతే..

డ్రైవింగ్‌ లైసెన్స్‌ పోయిన వెంటనే సమీప పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. వారు అందించే నాన్‌ ట్రేస్‌ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవింగ్‌ లైసెన్స్‌కు సంబంధించిన దరఖాస్తుతో స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో అందించాలి. మరిన్ని వివరాలకు www.tr.transport.orf.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.

ఆధార్‌ కార్డు కోసం..

ఆధార్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా నివాస ధ్రువపత్రంతో పాటు రెవెన్యూ అధికారి సంతకం తప్పనిసరి. దరఖాస్తుతో పాటు వీటిని జతపరిచి మీ సేవా కేంద్రంలో నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించి బరిస్‌ తీయించుకోవాలి. 30రోజుల్లోగా దరఖాస్తులో పేర్కొన్న చిరునామాకు పోస్టు ద్వారా కార్డు వస్తుంది. డూప్లికేట్‌ కోసం.. ఈ కార్డు పోతే టోల్‌ఫ్రీ నంబర్‌ 18001801947కు కాల్‌ చేసి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాలి. ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేకుండా దానే కొత్త కార్డు మళ్లీ పోస్టులో మన చిరునామాకు వస్తుంది. hep@uid.gov.in వెబ్‌సైట్‌లో సమాచారం పొందే అవకాశం ఉంది.



ఓటరు గుర్తింపు కార్డుకు..

18 సంవత్సరాలు నిండిన యువత వారి కలర్‌ ఫొటోలతో దరఖాస్తు ఫారాన్ని భర్తీ చేసి కాత లేబెల్‌, గ్రామ రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. వారు విచారణ చేపట్టి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేస్తారు. ఎన్నికల కమిషన్‌ పూర్తి వివరాలను పరిశీలించి కార్డును జారీ చేస్తుంది. కార్డు బూత్‌ లేవల్‌, గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందవచ్చు.

డూప్లికేట్‌ పొందడం ఇలా:

కార్డును పోతే పోలింగ్‌ బూత్‌, కార్డు నెంబర్‌తో రూ.10 చెల్లిస్తే మీ సేవలో మళ్లీ కార్డును పొందవచ్చు. నెంబర్‌ ఆధారంగా తహసీల్దార్‌ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే ఈ కార్డును ఉచితంగా అందజేస్తారు. www.ceo.eap.in వెబ్‌సైట్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చు.



